పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# ఉప్పలగుప్తం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్న కలెక్టర్




**ఉప్పలగుప్తం/అమలాపురం పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్,జూలై 15.:** అర్జీదారుల సమస్యలపై ప్రత్యేక పోకస్ పెట్టి గ్రామ స్థాయిలో వ్యక్తిగతంగా సామాజికంగా ఉన్న సమస్యలకు పరిష్కార మార్గాలు చూపాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ డివిజన్ మండల స్థాయి అధికారులను ఆదేశించారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కానసీమ జిల్లాలోని ఉప్పలగుప్తం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మండల స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు.. ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్య క్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారి జి కేసు వర్ధన్ రెడ్డి లు అర్జీ దారుల నుండి సుమారు 69 అర్జీలను స్వీకరించారు. వీటిలో భూ సమస్యలు 9 ,సామాజిక భద్రత పింఛన్ల సమస్యలు 6 ,ఆరోగ్య పరమైన సమస్యలపై ఆరు, సురక్షిత త్రాగునీటి సరఫరా సమస్యలపై ఆరు, రెవెన్యూ సమస్యలపై 13 అర్జీలు అందగా మిగిలినవి ఇతర సమస్యలుగా ఉన్నాయి.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ ప్రతి అర్జీని క్షుణ్ణంగా విచా రించి నిబంధనలకు లోబడి పరిష్కార మార్గాలు చూపాలని ఆదేశించారు. అందిన అర్జీలపై ప్రత్యేక పోకస్ పెట్టి సకాలంలో నాణ్యమైన పరిష్కార మార్గాలు సంతృప్తికర స్థాయిలో అందించాలన్నారు.. దీర్ఘకాలికంగా గ్రామాలలో ఉన్న సమస్యలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి పరిష్కార మార్గాలు త్వరితగతిన చూపాలన్నారు. ప్రజా వినతుల పరి ష్కారమే ధ్యేయంగా అధికారులు

-4 లో

# కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదికకి 160 అర్జీలు



**అమలాపురం పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్,జూలై 15:** ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి మెరుగైన రూపమే ప్రజా సమస్యల పరిష్కార వేదికని జిల్లా సంయుక్త కలెక్టర్ ఎస్ నుపూర్ తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి భవన్ నందు జిల్లాస్థాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్ర మాన్ని జిల్లాస్థాయి అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అందిన ఫిర్యాదులను అత్యంత నాణ్యత, ఖచ్చితమైన వివరణతో పరిష్కరించాలని ప్రభుత్వం లక్ష్యం గా నిర్దేశించిందన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అర్జీదారులు నివేదించే సమస్యలను వారు సంతృప్తి చెందేలా త్వరితగతిన పరిష్కరించాలని ఆమె ఆదేశించారు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా నలు మూలల నుంచి విచ్చేసిన అర్జీదా రుల అర్జీలను జిల్లా సంయుక్త కలెక్టర్ జిల్లా రెవెన్యూ అధికారి వెంక టేశ్వర్లు స్వీకరించారు. ఈ కార్య క్రమంలో అర్జీదారుల నుండి సు మారుగా 160 అర్జీలు అందా న్నారు.అర్జీదారుల సమస్యలను సావధానంగా వింటూ వారి అర్జీలను స%శీ%బంధిత విభాగాల అధికారులకు అందించి వచ్చిన ఫిర్యాదులను గడువులోపు పరిష్కారించాలని ఆదేశించారు. ప్రజా సమ్యల పరి ష్కార వేదిక కార్యక్రమానికి అధి కారులు సకాలంలో హాజర కావాలని, అధికారులు నిర్లిప్తత వహిస్తే చర్యలు తప్పవన్నారు. ప్రతి ఒక్కరూ చిత్తశు ద్ధితో పనిచేయాలని సూచించారు. విభిన్న ప్రతిభావంతులు వయోవృద్ధుల సహాయ సంస్థ ద్వారా ఐదుగురు వికలాంగులకు లాప్టాప్ లను పంపిణీ చేశారు డిగ్రీ ఆపై విద్యను అభ్యసించుచున్న దివ్యాంగులకు ఉచితంగా ల్యాప్టాప్లను జిల్లా జాయింట్ కలెక్టర్ వారి చేతుల మీదుగా బహుకరించారు దివ్యాంగులు ఉన్నత చదువులు నిమిత్తం ఈ ల్యాప్టాప్లను ఉచితంగా అందించడం జరిగిందని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో వికలాంగులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి ఈ నారాయణమూర్తి కార్పొరేషన్ చైర్మన్ వై శ్రీరామ్, జిల్లాస్థాయి అధికారులు డిఆర్డిఏ పిడి వి శివశంకర ప్రసాద్, డ్వామా పిడి ఎస్ మధుసూదన్, జిల్లా వ్యవసాయ అధికారి వి బోసు బాబు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం దుర్గారావు దొర, ఐ సి డి ఎస్ పి డి ఎం ఝాన్సీ రాణి, డిఇఓ ఎం కమల కుమారి డీఎస్ఓ ఏ పాపారావు, గ్రామ వార్డు సచివాలయం మోడల్ అధికారి కే భీమేశ్వరరావు పంచాయతీరాజ్ ఎస్సీ కే చంటిబాబు, జిల్లా పరిశ్ర మల కేంద్రం జనరల్ మేనేజర్ పీకే పీ ప్రసాద్, జిల్లా వైద్య సేవల సమ న్వయ అధికారి కార్తీక్ రెడ్డి,వివిధ శాఖలకు చెందిన జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు



# గోదావరిలో అనువైన ఇసుక రీచ్ లను గుర్తించాలి.





ఇసుక కమిటీ అధ్యక్షులు ఆర్. మహేష్ కుమార్.

**అమలాపురం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్,జూన్ 15:** బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఉన్న ఆరు ఇసుక స్టాక్ పాయింట్లలో ఈనెల 9వ తేదీ నుండి ఇప్పటి వరకు 16 వేల మెట్రిక్ టన్నులు నూతన ఉచిత విధానం ద్వారా విక్రయిం చడం జరిగిందని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఇసుక కమిటీ అధ్యక్షులు ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. సోమ వారం స్థానిక కలెక్టరేట్లో సమావేశపు మందిరం నందు జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశం కమిటీ అధ్యక్షులు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన ఉచిత ఇసుక విధానం ద్వారా ఇప్పటి వరకు 16 వేల మెట్రిక్ టన్నులు విక్ర యించగా ఇంకా ఆరు స్టాక్ పాయింట్లలో 2,27,000 మెట్రిక్ టన్నులు ఇసుక నిల్వ లు ఉన్నాయని ఆయన తెలిపారు. గోదావరి నది లో అనువైన ఇసుక రీచ్ లను గుర్తించాలని కమిటీ సభ్యులకు ఆయన సూచించారు. తీర ప్రాంత మండలి పరిధిలో ఉన్న రీచ్ లను మ్యాపింగ్ చేసి నివేదిక రూపొందిం చాలని ఆదేశించారు తీర ప్రాంత మండలి పరిధిలో ఉన్న రీచులలో సెలినిటీ ఉన్న వాటిలో ఇసుక తవ్వకాలకు అనుమతి ఇవ్వరాదని సూచించారు. ఇసుక రీచ్ ల ద్వారా స్టాక్ పాయింట్లకు చేరుతున్న ఇసుక పరిమాణం విక్రయాలపై అధికా రులతో ఆరా తీశారు. ఇటీవల కురుస్తున్న వర్షాలు మూలంగా స్టాక్ పాయింట్లు వద్ద వాహనాలు దిగబడి అదనపు ఖర్చులు పెరుగుతున్నాయని ఆర్డీవోలు జిల్లా కలెక్టర్ వారికి వివరించగా, అదనపు ఖర్చు వివరాలను కమిటీ సభ్యులు కూర్చుని చర్చించి మెట్రిక్ టన్నుకు ఎంత అవుతుందో విభజించి వినియోగదారుల నుండి అదనపు ఖర్చు వసూలు చేయా లని కమిటీ తీర్మానించిందన్నారు.. అమ్మకాలు డిజిటలైజేషన్ సీసీ కెమెరాల నిఘా తదితర ప్రక్రియలపై పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా స్టాక్ పాయింట్లు నుండి ఒక కిలోమీటర్ నుండి ఐదు కిలోమీటర్లు ప్రాతి పదికన రవాణా చార్జీల సీలింగ్లను నిర్దేశించాలని జిల్లా రవాణా అధికా రులను ఆదేశించారు. ఒక వ్యక్తికి ఆధార్ కార్డు పై 20 మెట్రిక్ టన్నుల ఇసుకను రోజువారీగా సరఫరా చేయవచ్చున న్నారు ఇసుక సరఫరా లో ఉత్పన్నమ య్యే . ఫిర్యాదులకు సంబంధించి టోల్ ఫ్రీ నెంబర్ 1800-425 6021 కు ఫిర్యాదు చేయవచ్చునని ఆయన స్పష్టం చేశారు. ఈమెయిల్ డి ఎం జి ఓ ఏ ఎం పి సే%శీ%డ కంప్లైంట్స్ ఏ యాహు డాట్ కామ్ లో ఫిర్యాదు చేయవచ్చునన్నారు. ఇసుక తరలింపులో సెక్యూరిటీ పరంగా వాటర్ ప్రేయింగ్ తార్పాలైన్లు ఏర్పాటు వంటి అంశాలను సంబంధిత అధికారులు పటిష్టంగా చేపట్టాలన్నారు. కమిటీ జిల్లా జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన సమావేశ మై ఇసుక ఉచిత విక్రయానికి సంబం ధించి ఏజెన్సీల ఎంపిక పారామీటర్స్, పెనాల్టీలు విధింపు ఇసుక పరిమాణం కొలతలు అంశాలపై చర్చించడం జరుగు తుందన్నారు. విజిలెన్స్ అండ్ మానిట రింగ్ కమిటీ 24/7 పోలీ సులు రెవెన్యూ ఉద్యోగులు స్టాక్ యార్డ్ లో వద్ద నిఘా ఉంచాలని ఆదేశించారు. మత్స్యశాఖ బోట్లు రిజిస్ట్రేషన్ ఫిట్నెస్ అంశాలలో చర్యలు చేపట్టాలన్నారు. ఇసుక తరలిం పులో లారీ యూనియన్ అసోసియేషన్ల వారి ప్రమేయం లేకుండా చూడాలని జిల్లా రవాణా అధికారిని ఆదేశించారు. ఇసుక పరిమాణం కొలతలకు సంబంధించి ఒక సిస్టమెటిక్ విధానాన్ని రూపొం దించాలని ఆదేశించారు. పోలీస్ స్పెషల్ ఎన్ఫోర్స్మెం ట్ విభాగం ఇసుక తరలింపు విక్రయాలు తదితర ప్రక్రియలో ప్రక్క దారి పట్టకుండా మానిటరింగ్ చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. నుపూర్ అజయ్, అడ్మిన్ ఎస్పీ ఎస్ ఖాదర్ బాషా, రామచంద్రపురం కొత్తపేట ఆర్డీవోలు ఎస్ సుధా సాగర్ జీవివి సత్యనారాయణ, జిల్లా ఖనిజాభివృద్ధి అధికారి సాయిరాం సింగ్ రాయల్టీ ఇన్స్పెక్టర్ వి సుజాత, కాలుష్య నియం త్రణ మండలి కార్యనిర్వాహక ఇంజనీర్ సందీప్ రెడ్డి, గోదావరి హెడ్ వర్క్స్ కాశీ విశ్వేశ్వరరావు డిపిఓ దాసరి రాంబాబు, జిల్లా రవాణా అధికారి అశోక్ ప్రతాప్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సమావేశానికి హాజరైన మంత్రి



**కాజులూరు,పెన్‌పవర్,జూలై15:** రామచంద్రపురం పట్టణంలో సోమవారం నిర్వహించిన ఆర్యవైశ్య సంక్షేమ సంఘం ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్,ఆయన తండ్రి సత్యం హాజరయ్యారు.ముందుగా స్కూల్ పిల్లలకు పుస్తకాలు పెన్నులు ఆయన బహుకరించారు.ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ సంఘ భవనానికి నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేయడం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కాళ్ళకురి సత్యనారాయణ, జిల్లా సెక్రటరీ కంచర్ల చిన్న భద్రరావు , గౌరవ అధ్యక్షులు అఖిలాండ మూర్తి ,ఆర్యవైశ్య సంక్షేమ సంఘం ఆర్యవైశ్య యువజన సంఘం ,ఆర్యవైశ్య మహిళా మండలి , శ్రీకాకుళపు చిన్ని స్వామి , బలభద్రుని శేషగిరిరావు , సూతపల్లి వీరబాబు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# పోలవరం నిర్వాసితులకు పునరావాస ప్యాకేజీ అందించేందుకు చర్యలు



● జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ జూలై 15 :** పోలవరం ప్రాజెక్టులో ముంపునకు గురైన అర్హులందరికీ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలుపరిచే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరిగిందని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఎయస్. దినేష్ కుమార్ అన్నారు. సోమవారం సాయంకాలం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాల్లో పోలవరం ప్రాజెక్టు ముంపునకు గురైన బాధితులతో జిల్లా కలెక్టర్ , జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సూరజ్, రంపచోడవరం సబ్ కలెక్టర్ యస్. ప్రశాంత్ కుమార్, పోలవరం స్పెషల్ కలెక్టర్ సరళ వందనం సమావేశం నిర్వహించారు. ముందుగా పోలవరం ప్రాజెక్టు ముంపు బాధితుల సమస్యలు తెలుసుకున్నారు. ముంపు బాధితులకు లాండ్, డి పట్టాలకు నష్టపరిహారం, ఆర్ అండ్ ఆర్ కాలనీలలో బాతురుములు ఏర్పాటు చేయాలని, 18 సంవత్సరాల నుండి వారికి ఆర్ %డ%ఆర్ ప్యాకేజీ అమలు తదితర సమస్యలు కలెక్టర్ వారి దృష్టికి ముంపు బాధితులు తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ అర్హులైన పోలవరం ముంపు బాధితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలు చేయుటకు గ్రామాల వారీగా కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ ప్రాంతంలో 44 గ్రామాలు పోలవరం ప్రాజెక్టు ముంపునకు గురవడం జరిగిందని ఆయన తెలిపారు. పోలవరం ప్రాజెక్టు ముంపు బాధితుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందని ఆయన తెలిపారు. గిరిజనేతరులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ చాలావరకు అమలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ల్యాండ్ టు ల్యాండ్ సమస్యలు కూడా పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. పోలవరం ప్రాజెక్టు ఆర్ అండ్ ఆర్ కాలనీలకు పంచాయతీలుగా తీర్చిదిద్దాలని నా

-4 లో

# జిల్లా ఎస్పి ఎస్ సతీష్ కుమార్ కు ఆత్మీయ వీడ్కోలు





**కాకినాడ.పెన్ పవర్ జులై 15 :** గుంటూరు జిల్లాకు బదిలీపై వెళ్ళుచున్న కాకినాడ జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ కు కాకినాడ జిల్లా కవాతు మైదానంలో, కాకినాడ జిల్లా సాయుధ దళాలు సోమవారం కవాతు నిర్వహించి, సాయుధ వందనం చేసి, ఆత్మీయ వీడ్కోలు పలకడం జరిగింది.

ఈ కార్యక్రమం అదనపు ఎస్పీ ఎ. ఆర్. బి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. పరేడ్ కమెండర్ గా రిజర్వు ఇన్స్పెక్టర్ శ్రీ బి. రామకృష్ణ అత్యుత్తమ ప్రతిభ కనపరిచినారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, ఎస్పీ సతీష్ కుమార్ కాకినాడ జిల్లాకు చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమము నకు, కాకినాడ జిల్లా అదనపు ఎస్పీ పరిపాలన ఎం.జె.వి భాస్కర రావు,అదనపు ఎస్పీ సెబ్ శ్రీలక్ష్మి, కాకినాడ డిఎస్పీ, కె. హనుమంతరావు, రిజర్వు ఇన్స్పెక్టర్ వెంకటరావు, కాకినాడ పట్టణ ఇన్స్పెక్టర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

# యువతకు ఉద్యోగ కల్పనే ప్రధాన లక్ష్యం






- 20న విఎస్ఎం కళాశాలలో జాబ్ మేళా
- సద్వినియోగం చేసుకోండి
- మంత్రి సుభాష్ వెల్లడి

**కాజులూరు,పెన్‌పవర్,జూలై15:**రాష్ట్రంలో చదువుకున్న ప్రతి విద్యార్థికి ఉద్యోగకల్పనే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు.సోమవారం రామచంద్రపురం టీడీపీ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ఈనెల 20న రామచంద్రపురం విఎస్ఎం ఇంజనీరింగ్ కళాశాలలో కాకినాడ వికాస ఆధ్వర్యంన మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు.ఎన్నికల సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మేనిఫెస్టోలో పెట్టిన విధంగా యువతకు 20 లక్షల ఉద్యాగాలు కల్పించాలన్న ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా జాబ్ మేళా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు.దీనిలో భాగంగా వికాస సంస్థ ద్వారా అన్ని నియోజకవర్గాల్లో పెద్ద ఎత్తున యువతకు ఉద్యోగ కల్పనకు కృషిచేయడం జరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు.డిగ్రీ పట్టాపట్టిన ప్రతి వ్యక్తి జాబ్‌మేళాలో ఉద్యోగం పొందాలని మంత్రి ఆకాంక్షించారు.చదువుకున్న ఏ ఒక్కరు ఖాళీగా ఉండరాదని ఆయన సూచించారు.ఈ జాబ్ మేళాలో ప్రముఖ ఐటి,ఫార్మసీ కంపెనీలు తమవంతు సహకారాన్ని అందించేందుకు సిద్ధమవుతున్నాయన్నారు.సుమారు 2000 మంది ఉద్యోగ అవకాశాలు కల్పించ నున్నారని మంత్రి వివరించారు.35 సంవత్సరాల వయసులోపులోని వారు హాజరు కావచ్చన్నారు.టెన్త్,ఇంటర్,డిప్లమో ,ఇంజనీరింగ్, డిగ్రీ, పీజీ ఇతర విద్యార్హతలు వారంతా ఇంటర్వ్యూకు హాజరు కావాలని ఆయన సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో అందునా అంబేద్కర్ కోనసీమ జిల్లాలో చదువుకున్న నిరుద్యోగుల సంఖ్యం ఎక్కువుగా ఉందని మంత్రి పేర్కొన్నారు.క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేసి ఆన్‌లైన్‌లో రిజిస్టర్ కావాలన్నారు.అలాగే 20న విఎస్ఎం కళాశాలలో ఆఫ్‌లైన్ రిజిష్ట్రేషన్ చేయడం జరుగుతుంది,ఇంటర్వ్యూకు హాజరగు అభ్యర్దులు గమనించాలన్నారు.ఎవరైనా ఉద్యోగాలు ఇప్పిస్తామని మాయమాటలు చెబితే ఎవరూ నమ్మవద్దని మంత్రి స్పష్టం చేశారు.కార్యక్రమంలో కడియాల రాఘవ,వికాస ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉప్పలగుప్తం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్న కలెక్టర్



- 3 పేజి తరువాయి

ముందుకు సాగాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.వి.ప్రసాద్ మండల తాసిల్దార్ కే మల్లికార్జునరావు డ్రైనేజీ విభాగం డివిజనల్ ఇంజనీర్ ఎం వివి కిషోర్ పంచాయతీరాజ్ ఇంజనీర్ ఎం రాంబాబు ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ రాజకుమార్,అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారిని సిహెచ్ వి భరతలక్ష్మి డివిజన్ స్థాయి మండల స్థాయి అధికా రులు పాల్గొన్నారు

## పోలవరం నిర్వాసితులకు పునరావాస ప్యాకేజీ అందించేందుకు చర్యలు



- 3 పేజి తరువాయి

దృష్టికి కొంత మంది తీసుకురావడం జరిగిందని పంచాయతీలుగా ఏర్పాటు చేయుటకు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని ఆయన తెలిపారు. డి పట్టాలకు ప్యాకేజీ అమలు చేయమని బాధితులు కోరడం జరిగిందని ఈ సమస్యపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ సమస్యలు ఇకనుండి ఇక్కడే పరిష్కరించడం జరుగుతుందని ఆయన తెలిపారు.
ఈ సమావేశంలో యస్ డి సి లు అంబేద్కర్, తాహసిల్దారులు చలపతిరావు, సత్య సులోచన, డిప్యూటీ తాహసిల్దారులు కుమారి, కృష్ణశాస్త్రి, ప్రజ్ఞ, చిరంజీవి, త్రిమూర్తులు పోలవరం ప్రాజెక్టు ముంపు బాధితులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ పి సతీష్ కుమార్ సేవలు అభినందనీయం

- పౌర సంక్షేమ సంఘం



**కాకినాడ.పెన్ పవర్ జూలై 15 :**గుంటూరు జిల్లాకు బదిలీపై వెళుతున్న కాకినాడ జిల్లా ఎస్ పి గా పి సతీష్ కుమార్ జిల్లాలో పనిచేసిన 15నెలలు స్వల్పకాల మైనా పది కాలాల పాటు జిల్లా చరిత్రలో గుర్తుంచుకునే విధంగా అన్ని వర్గాల ప్రజలకు శాంతి భద్రతల పర్యవేక్షణలో అత్యంత చిత్తశుద్ధిగా విధి నిర్వహణ చేయించిన అత్యుత్తమ పోలీస్ అధికారిగా పౌర సంక్షేమ సంఘం పేర్కొంది. సార్వత్రిక ఎన్నికల్లో ప్రజాస్వామ్యానికి ప్రతి బంధకం లేకుండా పరిరక్షించారన్నారు.
గుంటూరు ఎస్ పి గా బదిలీ పై వెళుతున్న సతీష్ కుమార్ భవిష్య త్తులో రాష్ట్రస్థాయిగా సేవలందించే అధికారిగా ప్రమోషన్స్ అందుకోవాలని ఆకాంక్షించారు. ఎస్ పి కార్యాలయంలో జరిగిన ప్రెస్ మీట్ లో పౌర సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్ల పూడి రమణరాజు పుష్పమాలతో సత్కరించి నగర పౌరుల తరఫున అభినందనగా లలితాదేవి చిత్రపటాన్ని అందించి రాష్ట్ర ప్రగతికి సతీష్ కుమార్ వంటి అత్యుత్తమ అధికారుల సేవలు అవసరమని తెలిపారు.భవిష్యత్తులో మంచి ప్రమోషన్లు పొందాలని ఆకాంక్షించారు.

## టీడీపీ రాష్ట్ర నేత దాసు జన్మదినం సందర్భంగా అన్న వితరణ

- పాల్గొన్న సిటీ ఎమ్మెల్యే కొండబాబు



**కాకినాడ.పెన్ పవర్ జులై 15 :**టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా కాపు సద్భావన సంఘం అధ్యక్షుడు వాసిరెడ్డి ఏసుదాసు పుట్టిన రోజు వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో పేదలకు అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు ) మాట్లాడుతూ దాసు పుట్టిన రోజు వేడుకలు సందర్భంగా కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉంటున్న ఎంతోమంది రోగులు వారి తాలూకు బంధువులకు అన్న వితరణ చేయడం చాలా ఆనందకరమన్నారు. దాసు ఇటువంటి తరహా సేవా కార్యక్రమాలను నిర్వహించాలని ఎమ్మెల్యే వనమాడి కోరారు. వాసిరెడ్డి ఇంటి వద్ద అభిమానులు పెద్ద సంఖ్యలో రావడంతో రమణయ్య పేటలో ఉన్న ఆయన గృహం కోలాహలంగా మారింది. వాసిరెడ్డికి కూటమి పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపి గజమాలతో సత్కరించారు.ఈ పుట్టినరోజు వేడుకల్లో టీడీపీ, జనసేన పార్టీల నాయకులు, కాపు సామాజిక వర్గ నేతలు బావిశెట్టి ప్రసాద్, సిద్దు నూకరాజు, రామదేవు సీతయ్య దొర, పి శేతు మాధవ రావు, మాదారపు తాతాజీ, దొడ్డిపట్ల అప్పారావు, పామర్తి కోటేశ్వరరావు, రాజకుమారి, హైమావతి, భోగేశ్వరీ, దేవి తదితరులు పాల్గొన్నారు.

## అసంతృప్తి పనులు పున ప్రారంభం



**పెనుమంట్ర,పెన్ పవర్,జులై-15:**గత వైకాపా ప్రభుత్వంలో అసంపూర్తిగా నిలిచిన పలు అభివృద్ధి పనులను ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ చొరవతో తిరిగి వేగం పుంజుకున్నాయి. ఆచంట మండలం కరుగోరుమిల్లి గ్రామంలో గత ప్రభుత్వ హయాంలో కేంద్ర ప్రభుత్వ నిధులు రూ.43.6 లక్షలతో సచివాలయం, రూ. 23.94 లక్షలతో నిర్మించ తలపెట్టిన రైతు భరోసా కేంద్రం పనులు నిధుల సమస్యతో పునాదులతోనే నిలిచిపోయాయి. అసంపూర్తిగా నిలిచిన పనుల విషయం స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ఆదేశాలతో అసంపూర్తిగా నిలిచిన ఆయా పనులను తిరిగి ప్రారంభించాలని పితాని ఆదేశించారు. ఈ మేరకు గ్రామ సర్పంచ్ అల్లం పద్మావతి జడ్పిటిసి సభ్యుడు ఉప్పలపాటి సురేష్ బాబు, ఎంపీపీ దిగమర్తి సూర్యకుమారి పూజా కార్యక్రమాలు నిర్వహించి సోమవారం పనులు ప్రారంభించారు. త్వరితగతిన భవన నిర్మాణాలను పూర్తి చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అల్లం సూర్యప్రకాశరావు, సలాది మురళీకృష్ణ ఉంగరాల లక్ష్మణరావు సలాది శ్రీధర్ ముత్యాల వెంకటేశ్వరరావు, గ్రామ పెద్దలు అధికారులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్



**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్, జులై 15 :** రంపచోడవరం డివిజన్లోని మారుమూల గ్రామాలకు సంబంధించిన సమస్యల దరఖాస్తులను స్వీకరించి కొన్ని సమస్యలు వెంటనే పరిష్కరించి మరికొన్ని సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను పరిష్కారం కొరకు సంబంధిత అధికారులకు పంపడం జరుగుతుందని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఎ.యస్ . దినేష్ కుమార్ అన్నారు. సోమవారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాలులో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గానోరే, రంపచోడవరం సబ్ కలెక్టర్ యస్.ప్రశాంత్ కుమార్ కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ రంపచోడవరం డివిజన్లోని 7మండలాలలో గిరిజనులకు సంబందించి వివిద రాకలైన సమస్య దరఖాస్తులను స్వీకరించి సమస్యలు పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈవారం మొత్తం సుమారు 257దరఖాస్తులు రావడం జరిగిందన్నారు. మారుమూల గ్రామాలకు సంబంధించిన రహదారుల సమస్యలు, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కి సంబంధించిన సమస్యలు దరఖాస్తులు, భూ సమస్యల దరఖాస్తులు రావడం జరిగిందని ఆయన తెలిపారు. రంపచోడవరం మండలం రంపచోడవరం పంచాయతీ పరిధిలో గల సిరిగిందలపాడు ఆయకట్టు ద్వారా పందిరిమామిడి, ఇర్లపల్లి, జాగరంపల్లి గ్రామాలకు సంబంధించిన గిరిజన రైతులకు 15 వేల ఎకరాలకు సాగునీరు అందించే వారిని ప్రస్తుతము ఈ ఆయకట్టు పనిచేయడం లేదని మరమత్తులు చేయించి సాగునీరు ఏర్పాటు చేయాలని చవలం బాపన దొర, పండ చెల్లన్నదొర, కోసు రాజన్న దొర దరఖాస్తు సమర్పించారు. మారేడుమిల్లి మండలం జిఎం వలస పంచాయతీలోని డోలగండి, నెల్లూరు గ్రామాలకు సంబంధించిన ఏడు కిలోమీటర్లకు బీటీ రోడ్డు ఏర్పాటు చేయాలని, ఉత్తలూరు గ్రామములో 5 కిలోమీటర్లకు బీటి రోడ్ ఏర్పాటు చేయాలని అదేవిధంగా జిఎం వలస గ్రామ సచివాలయ భవనం పనులు పూర్తి చేయించాలని జీయం వలస సర్పంచ్ కారం లక్ష్మి,పల్లాల చిన్నారెడ్డి, మట్ల సుగ్గి రెడ్డి దరఖాస్తు సమర్పించారు. మారేడుమిల్లి మండలం పుల్లంగి గ్రామంలో సచివాలయం ఏర్పాటు చేయాలని పుల్లంగి సర్పంచ్ వి. జార్జి బాబు దరఖాస్తు సమర్పించారు. రాజవొమ్మంగి గ్రామంలోని శాంతినగర్కు కరెంటు సౌకర్యం ఏర్పాటు చేయాలని కనిగిరి దుర్గాప్రసాద్ దరఖాస్తు సమర్పించారు. గంగవరం మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన గిరిజన రైతుల సుమారు 500 ఎకరాలకు భూపతిపాలెం ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందించాలని, గంగవరం మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన 30 బీటి రోడ్ల ఏర్పాటు చేయాలని అదేవిధంగా ఎండపల్లి గ్రామంలోని త్రాగునీటికి సంబంధించిన వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయడం జరిగిందని కొన్ని పనులు పూర్తికాక మధ్యలో అయిపోయిందని వెంటనే పనులు పూర్తి చేసి త్రాగునీరు ఏర్పాటు చేయాలని మాజీ ఎంపీపీ తీగల ప్రభ, కోసు బుల్లియమ్మ, సారపు సత్యవేణి దరఖాస్తు సమర్పించారు. రాజవొమ్మంగి మండలం గడవకుర్తి పంచాయతీ పరిధిలో దోనెల పాలెం నుండి గొబ్బెల వరకు సిసి రోడ్డు ఏర్పాటు చేయాలని అదేవిధంగా బోనంగి పాలెం లో స్కూలు, అంగన్వాడి కేంద్రానికి పక్క భవనాలు ఏర్పాటు చేయాలని సర్పంచ్ సావిరాల చంద్రుడు దరఖాస్తు సమర్పించారు. అడ్డతీగల మండలం దాకోడు పంచాయితీలోని ములక్కాయల భీమవరం గ్రామంలో ప్రాథమిక పాఠశాల, దాకోడు గ్రామం నుండి ములక్కాయల భీమవరం వరకు మూడు కిలోమీటర్లకు బీటి రోడ్డు ఏర్పాటు చేయాలని పి. మల్లయ్య, యల్. సత్యనారాయణ, తమరాపు భాగ్యలక్ష్మి దరఖాస్తు సమర్పించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జాన్ రాజ్, అంబేద్కర్,జిల్లా పంచాయతీ అధికారి కొండలరావు, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సూర్య కుమారి, దోమ ప్రాజెక్ట్ డైరెక్టర్ యం. శివయ్య, ఎ యం ఓ సి. శ్రీహరి, జిల్లా అగ్రికల్చరల్ అధికారి నందు, వెహికల్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్,పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ షరీఫ్, జిసిసి డి యం. జి. పార్వతీశ్వరరావు, డి ఎల్ పి ఓ రఘునందన్,ఎడియం %డ%హెచ్ఓ జి.శిరీష , సర్వే ఇన్స్పెక్టర్ కె.దేవేంద్రుడు, ఇఇ లు సుబ్బయ్య, ఎండి యూసఫ్, జి డేవిడ్ రాజ్, రవికుమార్,పి హెచ్ ఓ చిట్టిబాబు,రాజేంద్ర బాబు, సాయి సతీష్, తాసిల్దార్లు, ఎంపీడీవోలు వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చెరువు పూడికతీత పనులకు బిల్లు పెట్టకుండా అడ్డుకుంటున్నారు: సర్పంచి లక్ష్మీచంద్రిక

**ప్రజాప్రయోజనాల దృష్ట్యా జరిగిన పనుల బిల్లుకు అభ్యంతరం.. స్థానిక నాయకులతో పంచాయతీ కార్యదర్శి కుమ్మక్కు**

**మెజారిటీ వార్డు సభ్యుల తీర్మానానికి సమ్మతి ఉన్నా బిల్లుకు నిరాకరణ**

**సర్పంచిగా కనీస గౌరవం, సమాచారం ఇవ్వకుండా పంచాయతీకి చెందిన దస్త్రాలను స్థానిక నాయకులకు చూపుతున్నారని ఆరోపణ**

**పోడూరు, పెన్ పవర్, జులై 15:** పండితవిల్లూరులో లక్ష్మీదేవి దూళ్ల చెరువు పూడికతీత పనుల బిల్లు పెట్టకుండా స్థానిక నాయకులతో కుమ్మకై పంచాయతీ కార్యదర్శి కె.వెంకట్రాజు అడ్డుకుంటున్నారని సర్పంచి ఇళ్ల లక్ష్మీచంద్రిక ఆవేదన వ్యక్తం చేశారు. పండితవిల్లూరు సచివాలయంలో సోమవారం సర్పంచి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెరువులో అలల తాకిడికి గట్టుకు ఆనుకుని ఉన్న సీసీ రహదారి కోతకు గురై ప్రమాదకరంగా మారిందంటూ స్పందనలో ఫిర్యాదు మేరకు.. గత 27 ఏళ్ల నుంచి పూడికతీత చేపట్టకపోవడంతో పశువులు, ఇతరాత్ర అవసరాలకు ఉపయోగించే చెరువు శుభ్రతకు.. పాలకవర్గంలోని కొందరి వార్డు సభ్యుల ఒత్తిడితో పూడికతీత పనులు ప్రస్తుత కార్యదర్శి వెంకట్రాజు సమక్షంలోనే మార్చి నెలలో ప్రారంభించామన్నారు. తొలుత ఉపాధి పథకం ద్వారా చేపట్టాలని గ్రామసభ నిర్వహించామని, ఊబి, పగిలిన సీసాల కారణంగా కూలీలు పనులు చేయలేమని చెప్పడంతో ఇరవై రోజులపాటు మూడు జేసీబీ యంత్రాలతో పూడికతీత పనులు చేపట్టామన్నారు. ఉత్తరంవైపు, దక్షిణంవైపు వేర్వేరుగా రూ.5 లక్షలు చొప్పున మొత్తం రెండు పనులకుగాను అంచనా వ్యయం మొత్తం రూ.10 లక్షలతో అధికారుల పర్యవేక్షణలో పరిమాణం ప్రకారం లోతు వరకు తవ్వకం చేపట్టామన్నారు. పంచాయతీ కార్యదర్శి సూచనతో నిర్వహించిన సమావేశంలో 11 మందికి ఏడుగురు ముక్తకంఠంతో సమ్మతిస్తూ తీర్మానం చేశామన్నారు. అయినప్పటికీ బిల్లు మంజూరుకు నిరాకరిస్తున్నారన్నారు. తనకు సమాచారం చెప్పకుండా స్థానిక తెదేపా నాయకులకు సహకరించి పంచాయతీలో విలువైన దస్త్రాలను చూపుతున్నారని, పలు పత్రాలు, బిల్లులు పోయే ప్రమాదం ఉందని వాపోయారు.



**సర్పంచిగా కనీస గౌరవం ఇవ్వడం లేదు.**

బీసీ సామాజిక వర్గానికి చెందిన మహిళా సర్పంచిననే చులకన భావనతో పంచాయతీ కార్యదర్శి సర్పంచిగా కనీస గౌరవం ఇవ్వడం లేదని లక్ష్మీచంద్రిక వాపోయారు. సచివాలయానికి వచ్చిన సాధారణ వ్యక్తిగా చూస్తున్నారే తప్ప తనను సర్పంచిగా భావించిన పరిస్థితికి కార్యదర్శి చేపట్టలేదన్నారు. ఇందుకు జులై 1న జరిగిన పింఛన్ పంపిణీ కార్యక్రమానికి సమాచారం తెలపలేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ముఖ్య అతిధిగా పాల్గొన్న కార్యక్రమానికి తనకు ఏవిధమైన ఆహ్వానం లేకపోవడం ఒక ఉదాహరణ అన్నారు. గ్రామ అభివృద్ధికి పనులు చేపడితే.. నాయకులు చెప్పింది వింటూ జరగబోయే పనులకు కార్యదర్శి అడ్డుగా నిలుస్తున్నారన్నారు. అభివృద్ధి ఆగకూడదనే ఆవేదనతో పాత్రికేయ సమావేశం నిర్వహించానని, ఎవరిపైనా ఏ విధమైన దురుద్దేశం లేదన్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి వెంకట్రాజును వివరణ కోరగా చెరువు పనులపై డీఎల్పీవో యు.ఎస్ఎస్.శ్రీనివాసికి ఫిర్యాదు వెళ్లడంతో సర్పంచి, తనను పిలిచారన్నారు. సర్పంచి రాకపోవడంతో జరిగిన విషయాన్ని ఉన్నతాధికారికి చూపడంతో పంచాయతీకి వచ్చి పరిశీలిస్తానని తెలిపారన్నారు.

# పాలిటెక్నిక్ కాలేజీకి వసతులు మంజూరు చేయండి....







● మంత్రి లోకేష్ ను కోరిన నల్లమిల్లి...

**అనపర్తి,పెన్ పవర్,జూలై 15.**నిర్మాణానికి, వసతుల కల్పనకు నోచుకోని అనపర్తి పాలిటెక్నిక్ కళాశాల నూతన భవన నిర్మాణానికి మౌలిక వసతులు కల్పనకు నిధులు మంజూరు చేయాలని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ,ఆర్టీజీ శాఖల మంత్రి శ్రీ నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. సోమవారం వు%శీ%డవల్లిలో నారా లోకేష్ నివాసం వద్ద కలిసి అనపర్తి గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజ్ కి సంబంధించి ఇబ్బందులను అవసరాలను ఆయనకు వివరించారు. సానుకూలంగా స్పందించిన ఆయన నూతన భవనముల నిర్మాణం మరియు మౌళిక వసతుల కల్పనకు నిధులు మంజూరు చేస్తామన్నారు. దానికి కావాల్సిన భూమిని సేకరించాలని సూచించడం జరిగింది. కలెక్టర్ తో మాట్లాడి భూమిని సేకరిస్తామని నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు. అలాగే జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుని కలిసి అనపర్తి నియోజకవర్గం లోని చాగల్నాడు, వెంకట్ నగర్ ఎత్తిపోతల పథకాలను పునరుద్దరణ చేయడానికి నిధులు కావాలని విజ్ఞప్తి చేశారు. చాగల్నాడు కు 9 కోట్లు, వెంకట్ నగర్ కు 5 కోట్లు నిధులు మంజూరు చేయాలని రామకృష్ణారెడ్డి కోరారు.
రామకృష్ణారెడ్డి తెలిపిన అవసరాలను విన్న రామానాయుడు సానుకూలంగా స్పందిస్తూ ప్రాతిపదనలు సిద్ధం చేసి తీసుకువస్తే, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు రామకృష్ణారెడ్డి విలేకరులకు తెలిపారు. మరో మంత్రి అనగానే సత్య ప్రసాద్ ను కలిసి నియోజకవర్గానికి నిధులు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు.

## జగన్మోహిని కేశవ స్వామి అన్నదాన పథకానికి విరాళం



**ఆత్రేయపురం పెన్ పవర్ జూలై 15:**ర్యాలి గ్రామంలో వెలిచిన అతి పురాతనమైన దేవాలయం జగన్మోహిని కేశవ స్వామి, గోపాలస్వామి ఆలయం ఈ ఆలయానికి తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల్లో కూడా భక్తులు తరలివస్తారు.సోమ వారం స్వామి వారి దర్శనానికి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ సన్నిధిలో నిర్వహించే అన్నదాన పథకానికి రాజమహేంద్రవరం చెందిన గొలుగూరి మోహన్ విఘ్నె లోహిత్ రెడ్డి అన్నదాన పథకమునకు 11,111 రూ, విరాళంగా సమర్పించారు వీరిని ఆలయ వేద పండితులు ఆశీర్వచనాలు అందించగా ఆలయ ఈవో బి. కృష్ణ చైతన్య స్వామివారి చిత్రపటం చరిత్ర కలిగిన పుస్తకంశేష వస్త్రంతోసత్కరించారు

## కూటమి ప్రభుత్వంలో విద్య రంగానికి పెద్ద పీట..

మాజీ ఎంపీపీ శేషారత్నం.



**అనపర్తి,పెన్ పవర్,జూలై 15.**విద్యా రంగానికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని మాజీ ఎంపీపీ కర్రి శేషారత్నం అన్నారు. అనపర్తి నెంబర్ టు ప్రాథమిక పాఠశాలలో సోమవారం విద్యార్థులకు విద్య కిట్ల పంపిణీ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలోని 4 మండలాల్లో చదువుతున్న విద్యార్థులకు సుమారు రూ.3.82కోట్ల విలువైన 15249 కిట్లను ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి ఆదేశాల మేరకు పంపిణీ చేశామన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల ప్రేమపూర్వకంగా వ్యవహరించాలన్నారు. విద్యా రంగంలో రాజకీయాలకు చోటు ఉండకూడదనే ఉద్దేశంతో జగన్ ప్రభుత్వంలో తయారైన కిట్లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అనపర్తి నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపించేందుకు రామకృష్ణారెడ్డి కృషి చేస్తున్నారన్నారు.
ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు దత్తుడు శ్రీను, అనపర్తి వర్తక సంఘం అధ్యక్షులు కొవ్వూరి వెంకట్రామారెడ్డి, షేక్ దరియా సాహెబ్, మాజీ ఎంపిటిసి వీరన్న బాబు దళిత నాయకుడు వంటిమి సూర్య ప్రకాష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగ్గంపేట అన్నక్యాంటీన్ లో అన్నదానం



**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 15 :** స్థానిక కాకినాడ రోడ్డులో గల ఎన్టీఆర్ కాంస్య విగ్రహం వద్ద ప్రతి సోమవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ లో గండేపల్లి మండలం నీలాద్రిరావుపేట గ్రామానికి చెందిన ఏపీఈపిడీసీఎల్ ఉద్యోగి స్వర్గీయ నేదూరి రామకృష్ణ జ్ఞాపకార్థం నీలాద్రిరావుపేట, జగ్గంపేట ఉద్యోగ మిత్ర బృందం ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ హాజరై పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ గత సంవత్సరం ఆరు నెలలు కాలంగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని దీనికి దాతలు ముందుకొచ్చి సహాయం అందిస్తున్నారని తెలియజేశారు. తొందరలోనే ప్రతి మండల కేంద్రంలోను అన్న క్యాంటీన్ ఏర్పాటు చేసి పేదలకు ఐదు రూపాయలకే భోజనం అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, కొత్త కొండబాబు, కోర్పు సాయితేజ, జాస్తి వసంత్, మాజీ ఎంపిటిసి నేదూరి ఉపేంద్ర రావు, చిట్యాల అప్పారావు, నేదూరి త్రిమూర్తులు, నేదూరి మునసీబూ, గ్రామ పార్టీ అధ్యక్షుడు కురుకూరు చౌదరి, తంగేళ్ల అప్పారావు, నక్క కృష్ణ, వెంకటేశులు, అద్దంకి రాంబాబు, శివయ్య , సత్తిబాబు, ఐవి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపేట ఏఎస్ఐగా నూకరాజు



**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 15 :** జగ్గంపేట ఏఎస్ఐ గా ఎ.నూకరాజు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఆయన అన్నవరం పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐగా పనిచేశారు. గతంలో జగ్గంపేట పోలీస్ స్టేషన్ రైటర్ గా పనిచేసిన నూకరాజు ఏఎస్ఐగా పదోన్నతి పొందారు. ఇప్పుడు సాధారణ బదిలీల్లో భాగంగా తిరిగి మరల జగ్గంపేట ఏఎస్ఐగా రావడం జరిగింది. ఈ సందర్భంగా జగ్గంపేట పోలీస్ స్టేషన్ లో సిబ్బంది ఆయనకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

## జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా డీఎస్సీకి ఉచిత కోచింగ్

– జగ్గంపేట ఎమ్మెల్యే నెహ్రూ




**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 15:** జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా డీఎస్సీ ఉచిత కోచింగ్ సెంటర్ ను ఏర్పాటు చేయనున్నట్లు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలిపారు. దీనిలో భాగంగా సోమవారం ఆయన కోచింగ్ సెంటర్ కు అనువైన స్థలం కోసం ప్రభుత్వ డిగ్రీ కాలేజ్, కాపు కళ్యాణ మండపం, ఇండోర్ స్టేడియం లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మెగా డీఎస్సీలో జగ్గంపేట నియోజవర్గం నుండి అనేకమంది ఉచితంగా కోచింగ్ తీసుకోవాలనే ఉద్దేశంతో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా కోచింగ్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈనెల 17వ తేదీ నుండి వచ్చేనెల 1వ తేదీ వరకు రిటైర్డ్ టీచర్ తోలేటి సూర్యనారాయణ, కొత్త కొండబాబు ఆధ్వర్యంలో కోచింగ్ సెంటర్లో చేరేందుకు రిజిస్ట్రేషన్లు చేయడం జరుగుతుందని అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. ఉచిత టెట్ అండ్ డిఎస్సీ కోచింగ్ తీసుకునే వారందరికీ భోజనం మరియు టి సదుపాయం కూడా కల్పించడం జరుగుతుందని ఎమ్మెల్యే నెహ్రూ వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, కొత్త కొండబాబు, సర్వసిద్ధి లక్ష్మణరావు, వేములకొండ జోగారావు, బచ్చల సుధీర్, తోలేటి సూర్యనారాయణ, రేఖ బుల్లి రాజు, గోవిందపురం సర్పంచ్ కమ్మిల వెంకటేశ్వరరావు, పోట్రు కృష్ణ, నేదూరి గణేష్, కోడూరి రమేష్, టిడిపి నేతలు పాల్గొన్నారు.

## పెద్దార్కుర్ పంచాయితీకి సంబంధించిన సమస్యలను పరిష్కరించాలి



**కూనవరం,పెన్ పవర్,జూలై15.** మండలంలోని పెద్దర్కూర్ పంచాయతీకి సంబంధించిన సమస్యలను పరిష్కరించాలంటూ సర్పంచ్,ఎంపిటిసి లు కలిసి ఐటిడిఏ పిఓ కావూరి చైతన్య ను కలిసి మెమోరాండం అందజేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ
గండికొత్తగూడెం గ్రామానికి సంబంధించిన త్రీఫేస్ కరెంటు లైన్ ఏర్పాటు చేయాలని,పెద్ద ఆర్కుర్ గ్రామపంచాయతీ లోని అంతర్గత రోడ్లు పరిస్థితులపై నిధులు విడుదల చేయాలని కోరారు.మరియు రేపాక గ్రామానికి మెట్ట రైతులకు ఉపయోగపడే చెక్ డాం నిర్మించాలని కోరారు.సుమారు 15 సంవత్సరాల క్రితం కూనవరం జడ్పిటిసి,ఎంపీపీ మ్యాచింగ్ నిధులు తో నిర్మించిన చెక్ డాం పాడైందని దానిని మరమ్మతులు చేయించి క్రింద ఉన్న ఆయకట్టు భూములకు కూడా సాగునీరు అందించాలని కోరారు.కూటూరు గ్రామపంచాయతీలోని అంతర్గత రోడ్లు నిర్మించాలని, పెద్ద ఆర్కుర్ గ్రామం నుండి శబరి నది వైపు రైతులకు ఉపయోగపడే విధంగా కచ్చా రోడ్డును నిర్మించి కల్వర్టు కట్టాలని అన్నారు.అలాగే ఆర్కూర్ ఎంపీటీసీ పరిధిలోని అన్ని గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరామని అన్నారు. సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని ఐటీడీపీఓ అన్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ అమ్మాజి,నాగమణి పాల్గొన్నారు.

## తిరుగుడుమెట్టలో సుడిగాలి పర్యటన చేసిన ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు





**తాళ్ళపూడి, పెన్ పవర్, జులై 15:**తిరుగుడుమెట్ట ఎన్డీఏ కూటమి నాయకులు కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావుకు గ్రామంలో పంట పొలాలు మునిగిపోవడం, రైతుల సమస్యలపై రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. సోమవారం ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు గ్రామంలో సుడిగాలి పర్యటన చేసి పలు సమస్యలను పరిశీలించారు. గ్రామంలో కొవ్వాడ కాలువలో వర్షం కారణంగా భారీ నీరు చేరడంతో పంట పొలాలు మునిగిపోవడం జరుగుతుంది. కొవ్వాడ కాలువను పరిశీలించిన ఎమ్మెల్యే ముప్పడి వెంకటేశ్వరరావు సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా రైతులు పొలాలకు వెళ్లే రహదారి బురదమయంగా ఉండడంతో సంబంధించిన అధికారులతో మాట్లాడి సమస్యకు పరిష్కరించే విధంగా అడుగులు వేశారు. అనంతరం గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామంలో అభివృద్ధి, సంక్షేమం, పలు సమస్యలపై ప్రస్తావించారు. గ్రామంలో పలు సమస్యలపై దృష్టి సారించి తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి మాధవరావు, ఏడిఏ చంద్రశేఖర్, తహశీల్దార్ శ్రీనివాసరావు, మండల వ్యవసాయ అధికారిణి రుచిత,
కొవ్వాడ కాలువ ఏఈ కొండలరావు, మండల సర్వేయర్ వీరాస్వామి, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, పంచాయతీ వార్డ్ మెంబర్ పోతుల దుర్గాప్రసాద్, పైడిమెట్ట ఎత్తిపోతల పథకం అధ్యక్షులు ముళ్ళపూడి శ్రీరామచంద్ర మూర్తి, నాయకులు అన్నమరెడ్డి సత్తిబాబు, అన్నమరెడ్డి రమణ, ఏసులంక తాతారావు, వివిధ శాఖల అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం ద్వారా పశువుల షెడ్లు నిర్మాణం

**వై రామవరం,పెన్ పవర్,జూలై 15 :**ఉపాధి హామీ పథకం ద్వారా పశువుల షెడ్లు నిర్మించుకోవడానికి ఆసక్తి, అర్హత గల రైతులు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో బాపన్న దొర తెలిపారు.
ఆవులు, కోళ్లు, మేకలు పెంచుకునే రైతులు షెడ్ల నిర్మాణానికి దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. 90 శాతం రాయితీ, పది శాతం రైతు వాటాగా నిర్మాణం జరుగుతుందన్నారు. ఆసక్తిగల రైతులు సచివాలయంలో ఉన్న వెటర్నరీ అసిస్టెంట్ లేదా ఉపాధి హామీ కార్యాలయంలో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ కి గాని దరఖాస్తు చేసుకోవాలన్నారు. పశువుల షెడ్లు కోసం దరఖాస్తు చేసుకునే వారికి ఉపాధి హామీ జాబ్ కార్డ్, భూమి పట్టా, బ్యాంక్ అకౌంట్ తప్పనిసరిగా ఉండాలన్నారు.

## పర్యావరణ పరిరక్షణ మన బాధ్యత. కాలుష్య నివారణకు అందరూ కదలిరండి: డాక్టర్ విజయబాబు.



**ఏలేశ్వరం, పెన్ పవర్, జూలై 15:** పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని, పట్టణాన్ని కాలుష్య కోరల రక్షించుకుందాం అందరూ కదలిరండి అంటూ డాక్టర్ విజయబాబు సోమవారం పిలుపునిచ్చారు. సమాజ సేవ, అభ్యుదయ భావాలు గల స్థానిక విజయ నర్సింగ్ హెూమ్ అధినేత డాక్టర్ విజయబాబు విడుదల చేసిన ఒక ప్రకటన లో ఏలేశ్వరం పట్టణం కాలుష్య కోరల్లో చిక్కుకుందని పర్యావరణ పరిరక్షించుకోవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు.వాతావరణ కాలుష్యము వలన ప్రజలు అనేక వ్యాధులకు గురౌతున్నారు. పర్యావరణను కాపాడుకొని కాలుష్యము నుండి మన పట్టణాన్ని కాపాడవలసిన బాధ్యత అందరిపై ఉంది. ప్రభుత్వం ఏదో చేస్తాదని చూడకుండా మనవంతు మనం ఈ కాలుష్యము నుండి మన నగరాన్ని కాపాడుకుందాం అని పిలుపునిచ్చారు. నగరంలో విచ్చలవిడిగా ప్లాస్టిక్ వాడటం, చెట్లు నరకడం వంటి వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకు రావడం పట్టణ కాలుష్యం అరికట్టేందుకు మన వంతు కృషి చేయడం కోసం అందరూ సంఘటితమవుదాం అన్నారు. .ఈ విషయాలు ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళదాము. పట్టణ అభివృద్ధి కొరకు ఆసక్తి కలిగిన స్వచ్ఛంద సంస్థలు, ఫౌరులు, రాజకీయ నాయకులు, మీడియా ప్రతినిధులు అందరినీ ఆహ్వానిస్తున్నాం అన్నారు.మనం అందరం కలిసి ఒక సమావేశం ఏర్పాటు చేయాలని, ప్రణాళిక కోసం ఒక రోజు మీరు సూచించిన విధంగా ఒక ప్లేస్ చెప్పినట్లైతే అక్కడే సమావేశం అవుదాం. లేదా విజయ నర్సింగ్ హెూం లో మీకు అభ్యంతరం లేకపోతే అక్కడే సమావేశం నిర్వహిద్దాం అని తెలిపారు. ఎవరో వస్తారు, ఏదో చేస్తారో అని వేచి చూడకుండా మన పట్టణాన్ని మనమే కాలుష్య రహిత పట్టణంగా తీర్చిదిద్దుకుందామని, హరితవనాలను పెంచుదామని తద్వారా పర్యావరణ పరిరక్షణ చేద్దామని డాక్టర్ విజయబాబు పిలుపునిచ్చారు.

# నిర్ణీత గడువులోగా అర్జీలను పరిష్కరించాలి





జాయింట్ కలెక్టర్ రామసుందర్ రెడ్డి

**పెద్దాపురం, పెన్ పవర్, జూలై 15:** ప్రజల నుంచి వచ్చిన అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. రామసుందర్ రెడ్డి అన్నారు. స్థానిక రాజుగారి వీధిలో ఉన్న ఆర్యవైశ్య కల్యాణ మండపంలో నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయన ఆర్డీవో జె. సీతారామారావుతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను పరిష్కరించే లక్ష్యంతో నియోజకవర్గ స్థాయిలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం చేపట్టడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ అంశాలపై నమోదైన అర్జీలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. భూమి ఆన్ లైన్ నమోదు, సర్వే, పింఛన్లు, ఇళ్ళ స్థలాలు, టిడ్కో గృహాలు, బీమా, సదరం సర్టిఫికెట్లు మంజూరు, కాలువల్లో పూడికతీత, పారిశుద్ధ్యం , ప్రభుత్వ స్థలాల ఆక్రమణ, తదితర మొదలయిన సమస్యలపై సుమారు 274 అర్జీలు అందాయి. ప్రజల నుంచి వచ్చిన అర్జీలకు త్వరితగతిన పరిష్కారం చూపాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ పి. సరిత, డీఎల్పీవో ఎం. బాలామణి, తహశీల్దార్లు శేరెడ్డి శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస్, మున్సిపల్ కమీషనర్లు కె.వి. పద్మావతి, జె. రామారావు, ఎంపీడీవో మాదిరెడ్డి ఉషారాణి, తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి బోరు ప్రారంభం.



**ఆలమూరు, పెన్ పవర్, జూలై 15:** ఆలమూరు మండలంలోని కలవచర్ల గ్రామ శివారున గ్లోబల్ కొలబరేషన్ సమస్థ (జిసిఐ) డైరెక్టర్ కరగని ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఉచిత మంచినీటి బోరును ఏర్పాటు చేశారు. వాటర్ ట్యాంక్ తో కలిపి సుమారుగా 80 వేల రూపాయలతో ఏర్పాటు చేసిన ఈ నూతన బోరును ఆయన సోమవారం ప్రారంభించి స్థానిక ప్రజలకు అందజేశారు. మంచినీటిని చాలా విలువగా వాడుకోవాలని, గ్రామస్తుల నీటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని కొత్తనీటి బోరు ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ రాజాబాబు, లోకల్ ఫెసిలిటేటర్ జాన్ బాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గురుకుల, సంక్షేమ హాస్టల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి: పి డి ఎస్ యు డిమాండ్.




**ఏలేశ్వరం, పెన్ పవర్, జూలై 15:** గురుకుల, బీసీ ఎస్సీ ఎస్టీ హాస్టల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి సతీష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పి టి ఎస్ యు) ఆధ్వర్యంలో విద్యార్థులు హాస్టల్ లో మెయిన్ గేటు వద్ద సోమవారం నిరసన తెలియజేశారు .ఈ సందర్భంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి కె. సతీష్, జిల్లా కన్వీనర్ శ్రీకాంత్ లు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరుతో వసతి గృహాలను పట్టించుకోకుండా నిర్వీర్యం చేస్తూ, నాడు నేడు పథకంలో స్కూళ్లను, హాస్టల్ లను గాలికి వదిలేసిందని విమర్శించారు. గత ప్రభుత్వంలో 8 నెలలు బిల్లులు సుమారు 160 కోట్లు పెండింగ్లో ఉన్నాయన్నారు. పెండింగ్ లో ఉన్న బిల్లుల వల్ల ఆయా హాస్టల్లో వార్డెన్లు వాళ్లకి వచ్చిన జీతాలతో ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. హాస్టల్లో పనిచేస్తున్న కార్మికులు అర్ధాకలితో జీవిస్తున్నారు అన్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా పిల్లలకు భోజనం, పారిశుద్ధ్య పనులు, మొదలగు సదుపాయాలు కల్పిస్తున్నారని అన్నారు . ప్రస్తుతం ఎన్డీఏ కూటమి అధికారం చేపట్టిన ప్రభుత్వం ఆ పథకాలు, ఈ పథకాలు అని కాలయాపన చేయకుండా పెండింగ్లో ఉన్న బిల్లులను విడుదల చేసి, సంక్షేమ హాస్టల్లో, గురుకుల పాఠశాలలో ఉన్న పిల్లలకు కాస్మెటిక్ చార్జీలు, పుస్తకాలు, యూనిఫాం, మొదలగు మౌలిక సదుపాయాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత కూడా అధికంగా ఉందని వారు తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో పి డి ఎస్ యు కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చిన్నతనం నుంచి బాధ్యతగా ఉండాలి




● మేజర్ మహమ్మద్ అసీఫ్

**పెద్దాపురం, పెన్ పవర్, జూలై 15:** విద్యార్థులు చిన్నతనం నుంచి కర్తవ్యం పట్ల బాధ్యతగా ఉండాలని కాకినాడ 18వ బెటాలియన్ మేజర్ కె. మహమ్మద్ అసీఫ్ అన్నారు. స్థానిక రామారావుపేటలో ఉన్న శ్రీప్రకాష్ సినర్జీ పాఠశాలలో విద్యార్థుల కర్తవ్య బాధ్యతల వేడుకల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు బాల్యం నుంచి క్రమశిక్షణతో ఉండాలణి, ప్రతీ విషయం పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. పాఠశాల డైరెక్టర్ సీహెచ్ విజయ్ ప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులు మంచి ధైర్యసాహసాలతో ఉండాలని, భయాన్ని వీడి కర్తవ్యం పట్ల బాధ్యతతో నడుచుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ ఎంవీవీఎస్ మూర్తి మాట్లాడుతూ విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలన్నారు. కర్తవ్య బాధ్యతలు నిర్వర్త%శీ%చడానికి ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈకార్యక్రమంలో పాఠశాల అకడమిక్, కల్చరల్ కోఆర్డినేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## యుపిఎఫ్ సర్వసభ్య సమావేశంలో నూతన పాలకవర్గ ఎంపిక ,

● స్టీరింగ్ కమిటీ చైర్మన్ గా అశీష్ విక్టర్



**పెనుమంత్ర , పెన్ పవర్,జూలై 15:** పెనుమంత్ర మండలం యుపిఎఫ్ సర్వసభ్య సమావేశం సోమవారం ఓడూరులో ఐపిసి చర్చ్ లో నిర్వహించారు. యుపిఎఫ్ సభ్యులందరూ ఈ సందర్భంగా నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు .నూతన కార్యవర్గంలో స్టీరింగ్ కమిటి చైర్మన్ గా రెవ డా. పి ఆశిష్ విక్టర్ , గౌరవ అధ్యక్షులుగా రెవ. డా.వడ్డీ చిట్టి బాబు, ప్రెసిడెంట్ గా రెవ. కె.డేవిడ్ రాజు, సెక్రెటరీగా బాలు ఎం.ప్రదీప్ ,ట్రెజరర్ గా పాలపర్తి మోజెస్ ,వైస్ ప్రెసిడెంట్ గా ఎ. థామస్, జాయింట్ సెక్రెటరీగా తానేటి యేసురత్నం, జాయింట్ ట్రెజరర్ గా బి ఫ్రాన్సిస్ , స్త్రీల కమిటి సభ్యులుగా నేకూరి విమల , నల్లి దయామణి , కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

## జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాలు వేగవంతం చేయాలి



**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 15 :** జగ్గంపేట నియోజకవర్గంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ అన్నారు. జగ్గంపేట శివారు పరిణయ ఫంక్షన్ హాల్ నందు సోమవారం జనసేన పార్టీ జగ్గంపేట నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ జన సైనికులంతా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని నూటికి నూరు శాతం పూర్తి చేయాలన్నారు. ఇది కేవలం సభ్యత్వం నమోదు మాత్రమే కాదని ఒక పేద వాని కుటుంబాన్ని ఆదుకునే భరోసా కార్యక్రమం అన్నారు. రూ.500 సభ్యత్వ నమోదుకు ఇస్తే దానికి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రూ.1500 జోడించి ఒక వ్యక్తికి రూ.2,000 సభ్యత్వం ఇన్సూరెన్స్ కట్టడం జరుగుతుందన్నారు. దురదృష్టవశాత్తు ఆ వ్యక్తికి ఏదైనా జరగరానిది జరిగితే ఈ సభ్యత్వం ద్వారా ఆ కుటుంబాన్ని ఎంతగానో ఆదుకుంటుందన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తల్లితండ్రులు దైవ సమానులు

– డా. చప్పిడి వెంకటేశ్వర రావు




**కాకినాడ .పెన్ పవర్ జులై 15 :** అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ స్వాతి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు అలాగే పెంకె గోవిందరాజు అధ్యక్షతన క్లబ్ సభ్యులు దంగేటి సత్తిబాబు తండ్రి దంగేటి చిన్న సత్తిరాజు 7వ వర్ధంతి సందర్భంగా తూరంగి జనావళి వృద్ధాశ్రమం నందు వృద్ధులకు భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అలయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ అలై వనుం శ్రీనివాసరావు, విశిష్ట అతిథిగా అలయన్స్ ఇంటర్నేషనల్ మెంబర్షిప్ చైర్మన్ అలై డాక్టర్ సప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు దైవంతో సమానం అని తల్లిదండ్రులను మనం గౌరవంగా చూసినప్పుడే మన జన్మకు సార్ధకత ఏర్పడుతుందని ప్రస్తుత కాలంలో తల్లిదండ్రులను భారంగా భావించి వృద్ధాశ్రమాల్లో అనాధాశ్రమాల్లో చేర్పిస్తున్నవారు వారి చివరి రోజుల్లో కూడా అటువంటి జీవితమే గడపాల్సి వస్తుందని అన్నారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు దంగేటి సత్తిబాబు వారి తండ్రి వర్ధంతి సందర్భంగా ఈ వృద్ధాశ్రమంలో భోజనాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. అనంతరం వృద్ధులకు అతిదుల చేతుల మీదుగా భోజనాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి సి ఎస్ అలై కిరణ్ కుమార్, అలై పెంకె శివకుమార్, దంగేటి సాయికుమార్, గుబ్బల శ్రీధర్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## సోకులేరు వాగులో పడిన వ్యక్తి మృతదేహం లభ్యం



**మోతుగూడెం, పెన్ పవర్, జులై 15 :** చింతూరు మండలం సోకులేరు వ్యూ పాయింట్ వద్ద యువకుడు ఆదివారం గల్లంతయ్యాడు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చింతూరు మారేడుమిల్లి ఘాట్ రోడ్డు వ్యూ పాయింట్ వద్ద విజయవాడ నుంచి విహారయాత్రకు వచ్చిన ఇద్దరు స్నేహితులు ప్రమాదవశాత్తు సోకులేరు వాగులో పడిపోయారు అందులో ఒకరిని స్థానిక పర్యాటకులు రక్షించారు, అల్లూరి తేజ అనే యువకుడి మృతదేహం సోమవారం లభ్యమయింది, మృతదేహాన్ని శవ పంచనామా నిమిత్తం చింతూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు

## బాలలు,మహిళల చట్టాలపై అవగాహన సదస్సు




**కాజులూరు,పెన్‌పవర్,జూలై15:** మండల పరిధిలోని గొల్లపాలెం పంచాయతీ ఆవరణలో సీడీపీవో మాధవి ఆదేశాలమేరకు ప్రధానమంత్రి మహిళలు,బాలల చట్టాలపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గొల్ల పాలెం పీహెచ్‌సీ మెడికల్ అఫీసర్ డాక్టర్ ఎన్.సౌజన్య హాజరై మహిళలకు,బాలికలకు సంబంధించి పిఎంఎంవివై, పీసీ పీఎన్‌డీటీ యాక్ట్ కు సంబంధించి బాల్యవివాహాలు, బాలలపై లైంగిక వేధింపులు, బాలల అక్రమ రవాణ నిర్మూలన,బాలల బిక్షాటన తదితర అంశాలపై ఆమె మహిళలకు అవహన కల్పించారు.బాల్యవివాహాలు చేయడం చట్టరీత్య నేరం అని, బాల్యవివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆమె సూచించారు.గ్రామంలో మహిళతో కలిసి ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్స్ పి.కనక రత్నం,ఎస్.బి. మాణిక్యాంబ, పీహెచ్‌సీ సిబ్బంది ప్రవీణ,ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు,అంగన్వాడీ టీచర్లు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

పెద్దాపురం ఆర్డీవో సీతారామారావు



**పెద్దాపురం, పెన్ పవర్, జూలై 15 :** గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని పెద్దాపురం ఆర్డీవో జె. సీతారామారావు అధికారులను ఆదేశించారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ పి. సరిత అధ్యక్షతన గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం-1994 అమలుపై డివిజన్ స్థాయి మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ, సలహా కమిటీ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో పెద్దాపురం డివిజన్ పరిధిలో చట్టం అమలు తీరుతో పాటు స్కానింగ్ కేంద్రాల రిజిస్ట్రేషన్, రెన్యూయల్, డెకాయ్ ఆపరేషన్లు, ఆకస్మిక తనిఖీలకు సంబంధించిన వివరాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆర్డీవో సీతారామారావు మాట్లాడుతూ అల్ట్రాసౌండ్ వైద్య పరీక్షలను లింగ నిర్ధారణకు ఉపయోగించుకోవడం చట్టరీత్యా నేరమని, నిబంధనలకు విరుద్ధంగా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు స్పష్టం చేశారు. డివిజన్ పరిధిలో డెకాయ్ ఆపరేషన్లు, ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, డివిజన్ స్థాయి ప్రోగ్రామ్ అధికారులు, క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం పరిధిలోని లక్ష్యాల సాధనకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై అవగాహన కల్పించడంతో పాటు చట్టం పటిష్ట అమలుకు అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ఎల్. అనూషారాయ్, డాక్టర్ ఎల్. నిహారిక, స్టాఫ్ నర్స్ రమణమ్మ, వీరలక్ష్మి, కమిటీ సభ్యులు అడ్వకేట్ కందుల వెంకటచలం, సత్య రవికుమార్, పల్ల వాసవి, తదితరులు పాల్గొన్నారు.

## మరిడమ్మకు మనసారా మన సారె



**పెద్దాపురం, పెన్ పవర్, జూలై 15 :** పట్టణానికి చెందిన సాయిసేవా గ్రూప్ ఆధ్వర్యంలో మరిడమ్మ అమ్మవారికి మనసారా మనసారె పేరుతో సోమవారం ఆషాఢ సారెను అందచేశారు. స్థానిక శివాలయం గుడి వద్ద ఉన్న సాయిబాబా మందిరం నుంచి పాదయాత్రగా సాయిసేవా గ్రూప్ సభ్యులు తరలివచ్చి మరిడమ్మకు సారెను అందచేశారు. ఈ సందర్భంగా సాయి సేవ గ్రూప్ సభ్యులు మాట్లాడుతూ సాయి సేవ గ్రూప్ సభ్యులు అందరూ కలిసి తొలిసారిగా మరిడమ్మ అమ్మవారికి సారెను సమర్పించామని అన్నారు. సాయి సేవ తరుపున ఎన్నో సేవా కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ప్రతీ సంవత్సరం ఆషాడ మాసంలో అమ్మవారి ఆలయం వద్ద పులిహోర, మజ్జిగ పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో సాయి సేవ భక్తులు, తదితరులు పాల్గొన్నారు

## తాడేపల్లిగూడెం రోడ్లకు మహర్దశ



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్,జులై 15:**స్థానిక ఒకటో వార్డులో 33 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్ల సోమవారం ప్రారంభిం చారు. ఈ సందర్భంగా జనసేన పట్టణ అధ్యక్షుడు వర్తనపల్లి కాశీ, ఒకటవ వార్డు జనసేన పార్టీ ఇంచార్జ్ చాపల రమేష్ పనులను పర్యవేక్షించారు. వర్తనపల్లి కాశీ మాట్లాడు తూ తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ 10 కోట్ల రూపాయలతో నియోజకవర్గ పనులు మొదలు పెట్టారని తెలిపారు. అందులో భాగంగా ఒకటో వార్డు ముస్లిం కాలనీలో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులు ప్రారంభించారని చెప్పారు. కూటమి ప్రభుత్వం వచ్చి నెల రోజుల్లో 10 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు ప్రారంభించడం బొలిశెట్టి కే సాధ్యమని అన్నారు. నియోజకవర్గ ప్రజలు అదృష్టవంతులని చెప్పారు. గత ప్రభుత్వం లో రోడ్ల దుస్థితి అందరికీ తెలిసిన విషయమేనని తెలిపారు . ఎన్నికల సమయంలో పల్లెపో రు,ప్రచార కార్యక్రమాల్లో ఎమ్మెల్యే ప్రజా సమస్యలు తెలుసుకుని రోడ్లు డ్రైనేజీ పరిస్థితులు చూసి చలించిపోయారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే నియోజకవర్గంలో అనేక పనులతో పాటు ఒకటవ వార్డులో సీసీ రోడ్డు వేస్తున్నందుకు ప్రజలు ఆనందం వ్యక్తం చేశారని చెప్పారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేశవభట్ల విజయ్, బయన పాలేపు ముఖేష్,గొంపా లోవరాజు, సంధక రమణ, అల్లు సత్య, పండు, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం



**గంగవరం, పెన్ పవర్, జూలై 15:**మండలంలోని నెల్లిపూడి గ్రామ శివారులో గల కొండ వాగు ఉధృతికి కొట్టుకుపోయి శనివారం గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు గంగవరం ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. మండలంలోని గొరగుమ్మికి చెందిన లోత మోహన్ రావు (45 )శనివారం గోకవరం నుండి స్వగ్రామైన గొరగుమ్మి వస్తు పెల్లిపూడి గ్రామ సభలో గల కొండ కాలువ వరద నీరు బ్రిడ్జి పై నుండి ప్రవహిస్తున్న సమయంలో వాగు దాటుతుండగా ప్రమాదవశాత్తు వరద నీటిలో కొట్టుకుపోయాడు. గత రెండు రోజులుగా గంగవరం ఎస్సై రామకృష్ణ ఆధ్వర్యంలో స్థానిక యువకులు కుటుంబ సభ్యులు పోలీస్ సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు .సోమవారం ఉదయం బయినపల్లి సమీపంలో కాలువ ఒడ్డున మృతదేహాన్ని కనుగొన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అడ్డతీగల ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు.

## విద్య తరగని ఆస్తి.
## ఉన్నత ఆశయాలతో చదవాలి.



**మండపేట. పెన్ పవర్.జూలై 15:**కూటమి ప్రభుత్వం విద్యాభివృద్ధికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు. విద్య ఒక్కటే తరగని ఆస్తి గా పేర్కొన్నారు.ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు విద్యార్థులు వినియోగించుకొని ఉన్నత ఆశయాలతో చదవాలని విజ్ఞప్తి చేశారు. మండపేట లోని డాక్టర్ పాలడుగుల సత్యవతి చంద్ర మౌళి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో సోమవారం విద్యార్థులకు కిట్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే వేగుళ్ళ, చైర్ పర్సన్ పతి వాడ నూక దుర్గా రాణి లు ముఖ్య అతిధులుగా పాల్గొని విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు,బ్యాగ్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ రాణి మాట్లాడుతూ గత తమ ప్రభుత్వం లో పేదరికం కారణంగా ఏ తల్లి తన బిడ్డలను బడికి పంపలేని పరిస్థితి రాకూడదని ఉద్దేశంతో ముఖ్యమంత్రి శ్రీ వై ఎస్ జగన్మోహన్ రెడ్డి గారు విద్య వ్యవస్థలో అనేక పథకాలు ప్రవేశపెట్టారని మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి పతివాడ నూక దుర్గారాణి అన్నారు. సోమవారం పట్టణంలో గల జిల్లా పరిషత్ బాలికొన్నత పాఠశాల లో నిర్వహించిన స్టూడెంట్స్ కిట్స్ పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల బంగారు భవిష్యత్తు కు జగనన్న అమ్మ ఒడి, జగనన్న విద్య కానుక,మనబడి నాడు-నేడు, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన వంటి పథకాలు మాజీ ముఖ్యమంత్రి శ్రీ వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టి విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికినట్లు పేర్కొన్నారు.అదే తరహాలో ఇప్పుడు ఏర్పడిన కూటమి ప్రభుత్వం విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. దమాజీ మున్సిపల్ చైర్ పర్సన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్ ,కౌన్సిలర్లు మందపల్లి రవి కుమార్,యరమాటి గంగరాజు, గుండు రామ తులసి,కాసిన కాశీ విశ్వనాథం,కాళ్లకూరి స్వరాజ్య భవాని, చింతలపూడి దుర్గా మండపేట విద్యాశాఖ అధికారి సి హెచ్ వీ సోమిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు కే వి ఏం సరోజినీ, పేరెంట్స్ కమిటీ సభ్యులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ దృష్టికి జర్నలిస్టుల సమస్యలు

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జులై 15:**జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ దృష్టికి ఏపీయూడబ్ల్యూజే, తాడేపల్లిగూడెం ప్రెస్ క్లబ్ సోమవారం తీసుకెళ్ళింది. కలెక్టర్ చదలవాడ నాగారాణిని ఆమె కార్యాలయంలో మర్యాదపూర్వకంగా జర్నలిస్టుల సంఘ నాయకులు కలిశారు.

జర్నలిస్టుల ప్రధాన సమస్యలైన ఇళ్ల స్థలాల ఏర్పాటు అందులో ఇంటి నిర్మాణం, అక్రిడిటేషన్ లలో చేర్పులు, మార్పులు అలాగే జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలలో 50శాతం ఫీజు రాయితీ కల్పన తదితర అంశాలతో కూడిన వినతిపత్రం అందజేశారు.

జర్నలిస్టుల సంఘ నాయకుల వినతిపై కలెక్టర్ నాగరాణి స్పందించి తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కలెక్టర్ ను కలిసిన వారిలో ఏపీయూడబ్ల్యూజే ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు జక్కంశెట్టి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు గారపాటి ప్రసాద్, తాడేపల్లిగూడెం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు తమ్మిశెట్టి రంగ సురేష్, ఉపాధ్యక్షుడు చింతకాయల దొరబాబు, భీమవరం ప్రెస్ క్లబ్ కార్యదర్శి కమ్మిల హనుమంతరావు, సహాయకార్యదర్శి నిమ్మల ఆది, తాడేపల్లిగూడెం, భీమవరం ప్రెస్ క్లబ్ సభ్యులు వానపల్లి పుండరీకాక్షుడు, జీ.వెంకటేష్, చింతపల్లి ఆదిత్య, కేతా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## హిందూ సంస్కృతిలో ఆషాడ మాసం ప్రత్యేకమైనది.





**ఏలేశ్వరం, పెన్ పవర్, జూలై 15:** హిందూ సంస్కృతి సాంప్రదాయాల్లో ఆషాడమాసానికి ప్రత్యేకమైన స్థానం ఉందని సంస్కృతి ఫౌండేషన్ పరియోజన ప్రముఖ రెడ్డి వరలక్ష్మి అన్నారు. స్థానిక ఐదో వార్డ్ లో మహిళలు ఆషాడ మాసంలో గోరింటాకు పెట్టుకునే సాంప్రదాయాన్ని ఒక వేడుకలా ఆదివారం నిర్వహించారు. భారతీయ జనతా పార్టీకి చెందిన సంస్కృతి పరియోజన సంస్థకు చెందిన కార్యక్రమములో భాగంగా ఆషాడ మాసం సందర్భంగా మహిళా మణులు వివిధ డిజైన్లలో చేతులకు గోరింటాకు అలంకరించుకున్నారు. ఈ సందర్భంగా సంస్కృతి ఫౌండేషన్ పరియోజన ప్రముఖ రెడ్డి వరలక్ష్మి, మండల కన్వీనర్ శైలజ లు మాట్లాడుతూ ప్రతి ఏటా వర్షాకాలంలో వచ్చే ఆషాడ మాసం లో వాతావరణ మార్పులు కారణంగా శారీరికంగా అధిక ఉష్ణోగ్రత కారణంగా శారీరక రుగ్మతలతో బాధపడుతుంటారని, ఆషాడ మాసం సందర్భంగా మహిళలు గోరింటాకు చేతులకు, కాళ్లకు పెట్టుకోవడం వలన అంతర్గత శారీరక ఉష్ణోగ్రతలు తగ్గుతాయని అన్నారు. అలాగే వర్షాకాలంలో చీటికిమాటికి ఇంటి పనుల్లో మహిళ చేతులు కాళ్లు తడుస్తూ ఉంటాయని తద్వారా అనేక చర్మ, గోళ్ళకు సంబంధించిన వ్యాధులు చుట్టూ ముడతాయన్నారు. వీటిని నివారించడానికి గోరింటాకు చేతులకు గోళ్ళకు పెట్టుకోవడం వల్ల సూక్ష్మ క్రిముల బారి నుంచి మహిళ రక్షింపబడ్డమే కాకుండా ఆనందంగా, ఉల్లాసంగా ఇంటి పనులు చక్క పెడతారన్నారు. మరొక కోణంలో చూస్తే కొత్తగా పెళ్లయిన దంపతులు ఆషాఢమాసం సందర్భంగా దూరంగా ఉంటారని, అందువల్ల నూతన దంపతుల మధ్య మహిళలు ఆకర్షణీయమైన అలంకరణతో తమ పతులకు దర్శనం ఇవ్వడం వల్ల నూతన దంపతుల మధ్య ప్రేమ ద్విగుణీకృతం అవుతుందని అన్నారు. ఈ నేపథ్యంలోనే అతి పురాతన కాలం నుండి భారతీయ సంస్కృతి సాంప్రదాయాల్లో ఆషాడ మాసం మహిళలకు ఒక ప్రత్యేక పర్వదినాలుగా నిలుస్తాయి అన్నారు. ఈ ఆషాడ మాసం గోరింటాకు ఉత్సవంలో నడిపల్లి వరలక్ష్మి, అమల దాసు రాణి, ఊడ మణి, ఎలమంచిలి రమణమ్మ, ఐదవ వార్డుకు చెందిన పలువురు మహిళలు పాల్గొన్నారు.



## బిజెపి నాయకున్ని పరామర్శించిన కూటమి నాయకులు

**గంగవరం, పెన్ పవర్, జూలై 15:**ఇటీవల ఉపాధి హామీ పథకం పనిలో గాయాలు పాలైన బిజెపి యువ మోర్చా అధ్యక్షుడు కుంజం రమేష్ ను కూటమి సభ్యులైన టిడిపి మండల కమిటీ అధ్యక్షుడు పాము అర్జున ,జనసేన మండల్ కమిటీ అధ్యక్షుడు కే సిద్దు సోమవారం పరామర్శించారు. పూర్తి ఆరోగ్యంతో త్వరగా కోలుకోవాలని ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని సూచించారు.



# సమస్యల పరిష్కారానికి వినతి



**గంగవరం ,పెన్ పవర్, జూలై 15:**మండలంలో దీర్ఘకాలికంగా పరిష్కారానికి నోచుకోని సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం రంపచోడవరంలో జిల్లా కలెక్టర్ నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్కు ,ఐటిడిఏ ప్రాజెక్టు అధికారికి, రంపచోడవరం శాసన సభ్యురాలు కు వినతి పత్రం అందజేయడం జరిగిందని మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ తెలిపారు. ప్రధానంగా గంగవరం పరిసర ప్రాంతాలకు భూపతిపాలెం రిజర్వాయర్ కెనాల్ మరమ్మతులు చేసి సాగునీరు అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఖరీఫ్, రబీ పంటలకు సకాలంలో సాగునీరు అందించాలని కోరారు. ఎండపల్లి గ్రామంలో వాటర్ ట్యాంక్ నుండి త్రాగునీరు సక్రమంగా అందడం లేదని, రహదారి సదుపాయం కల్పించాలని కోరారు. అలాగే మండలంలో 30 బీటీ రోడ్లు ఉన్నాయని అవి అసంపూర్తిగా నిలిచిపోయాయని, వాటిని వెంటనే నిర్మాణాలు పూర్తి చేయించాలని ఆమె కోరారు .ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కోసు బుల్లియమ్మ ,టిడిపి నాయకులు సత్యవేణి, సూరమ్మ, సీతమ్మ, చిన్న నరసన్న దొర, పండుదొర ,సత్తిబాబు దొర ,అబ్బాయి రెడ్డి, లక్ష్మణ్ ,వెంకటరమణ, శ్రీరాములు ,రమేష్, బుల్లబ్బాయి దొర తదితరులున్నారు.

## సీతారామయ్య విధి నిర్వహణ స్ఫూర్తిదాయకం: రామకృష్ణ

### సంస్మరణ సభలో పలువురు ప్రశంసలు



**పోడూరు, పెన్ పవర్, జులై 15.** విశ్రాంత సబ్ ఇన్స్పెక్టర్ మేరువ సీతారామయ్య వీధి నిర్వహణ స్ఫూర్తిదాయకమని ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ జి రామకృష్ణ అన్నారు. పాలకొల్లు కోకోనట్ మర్చంట్ అసోసియేషన్ ఫంక్షన్ హాల్లో సోమవారం నిర్వహించిన సీతారామయ్య సంస్మరణ సభలో పలువురు హాజరై ఆయనను ప్రశంసించారు. ఈ సందర్భంగా ఏఎంసీ మాజీ చైర్మన్ ఉన్నమట్ల కబర్ధీ, పాలకొల్లు ప్రభుత్వ అభివృద్ధి కమిటీ మాజీచైర్మన్ చిన్నమిల్లి గణపతిరావు, గుత్తుల సాల్మన్దార, ఏబీఎన్ జయరామకృష్ణ, కొట్టి రామం, మండేలా, జయ రాంప్రసాద్ తదితరులు . మాట్లాడుతూ పోలీసుశాఖలో విధులను సమర్థవంతంగా నిర్వహించి ఉన్నతాధికారులు, తోటి సిబ్బంది మన్ననలు పొందారన్నారు. విధి నిర్వహణలో ప్రజాసమస్యలను త్వరితగతిన స్పందించి పరిష్కరించేవారన్నారు. పాలకొల్లు నియోజకవర్గ ఆంధ్రప్రభ స్టాప్ రిపోర్టర్ ఎం.సాంబశివరావు తండ్రి సీతారామయ్య కొద్దిరోజుల క్రితం కన్నుమూయడం బాధాకరమన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పలు పార్టీ నాయకులు,స్థానిక పోలీసు సిబ్బంది, ప్రభుత్వ వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మొక్కలు నాటండి



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జులై 15:**స్థానిక శశి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఇంజనీ రింగ్ కళాశాల జాతీయ సేవా పథకంలో భాగంగా తాడేపల్లిగూడెం, పెదతాడే పల్లి రహదారి మార్గంలో కళాశాల వాలంటీర్ విద్యార్థులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమం లో కళాశాల వైస్ చైర్మన్ మేకా నరేంద్ర కృష్ణ పాల్గొన్నారు. వర్షాకాలంలో ప్రజలు మొక్కలను విరివిగా నాటాలని పర్యావరణాన్ని పరిరక్షించేందుకు అందరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను గ్రామ ప్రజలు, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మొహమ్మద్ ఇస్మాయిల్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి షేక్ సల్మాన్ బాషా, డీన్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్. టి. సుబ్రహ్మణ్యం, వివిధ విభాగాల అధిపతులు అభినందించారు.

## ఘనంగా దుర్గా బాయ్ దేశ్ముఖ్ జయంతి



**గంగవరం ,పెన్ పవర్, జులై 15:**స్వతంత్ర సమరయోధురాలు సంఘసంస్కర్త దుర్గాబాయి దేశ్ముఖ్ జయంతి వేడుకలు సోమవారం స్థానిక ఆశ్రమ బాలికోన్నత పాఠశాలలో ఘనంగా జరిగాయి. ప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థులు దుర్గాబాయి దేశ్ముఖ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు .ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దుర్గాబాయి చిన్నతనం నుండి స్వతంత్ర ఉద్యమంలో పాలుపంచుకుందని అన్నారు. చెన్నై ,హైదరాబాదులో మహిళా మహాసభలను ఏర్పాటు చేశారని, భారత రాజ్యాంగ సభ, భారత ప్రణాళిక సంఘం సభ్యురాలుగా ప్రజలకు విశేష సేవలు అందించినట్లు విద్యార్థులకు వివరించారు .ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు రాధాకుమారి, ఉమాదేవి ,గంగాభవాని ,లక్ష్మి డిప్యూటీ వార్డెన్ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ పై వెళుతున్న ఎస్పీ పి కి సత్కారం



**మండపేట. పెన్ పవర్.జూలై 15 :**.డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ ఎస్ శ్రీధర్ బదిలి పై వెళుతున్న సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కామన ప్రభాకరరావు కాంగ్రెస్ పార్టీ నాయకుల తో కలసి ఆయనను శాలువా, పూల బుక్కెలతో సోమవారం సత్కరించారు. ఈ సందర్భంగా కామన మాట్లాడుతూ శ్రీధర్ జిల్లా లోఎస్పీ గా పనిచేసిన కాలంలో శాంతి భద్రతలు కాపాడడం లో తీవ్రమైన కృషి చేసారని కొనియాడారు. ఈ కార్య క్రమంలో ఏ ఐ సీసీ సభ్యులు యార్లగడ్డ రవీంద్ర, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ వడ్డి నాగేశ్వరరావు,నాయకులు మీసాల బాబీ, వారనాశి దుర్గా రావు, బత్తిన సురేష్, నెల్లి వేంకట రమణ,పి నారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ కిట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బుచ్చిబాబు.





ఐ పోలవరం, పెన్ పవర్ జూలై 15:. మురమళ్ళ జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ నందు విద్యార్థులకు స్కూల్ కిట్లు పంపిణీ చేసిన ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు.

సోమవారం నాడు ఐపోలవరం మండలం స్థానిక జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ నందు మరియు మురమళ్ళ జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ నందు విద్యార్థులకు కిట్లు పంపిణీ చేసిన ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఒక బ్యాగు మూడు జతల యూనిఫారాలు షూ మరియు సాక్సులు బెల్టులు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు దానిలో భాగంగా ఐపోలవరం జిల్లా పరిషత్ స్కూల్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలియజేశారు, గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అన్ని పాఠశాలలకు భవనాలు మరియు మౌలిక సదుపాయాలు కల్పించినట్లు, వైయస్సార్ ప్రభుత్వం హయాంలో అనాలోచిత నిర్ణయాలతో విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించారని, పాఠశాలలను విలీనం చేసి విద్యార్థులను ఉపాధ్యాయులను ఎన్నో ఇబ్బందులకు గురి చేశారని, ఉపాధ్యాయులను కూడా బోధనేతర పనులు అప్పగించి ఇబ్బందులకు గురి చేయడం జరిగినదని, ఈ సమస్యలు అన్నింటిని అధిగమించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచనతో ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందని తెలియజేశారు, అనంతరం జిల్లా పరిషత్ స్కూల్లో జరుగుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం కార్యక్రమంలో పాల్గొన్నారు విద్యార్థులకు ఇస్తున్న మెనుపై ఆరా తీశారు. ఉపాధ్యాయులందరూ అంకితభావంతో పనిచేయాలని విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో చెల్లి వివేకానంద,రాయపురెడ్డి నీలకంఠేశ్వరరావు,మద్దింశెట్టి పురుషోత్తం,లంకలపల్లి జమ్మి,సాగిరాజు సూరిబాబురాజు,దాట్ల పృధ్వీరాజు,కాకర్లపూడి రాజేష్,లంకలపల్లి బుల్లియ్య,పిన్నమరాజు శివరాజు,చెయ్యేటి శ్రీనుబాబు,దాసరి జగదీశ్వరి,సాకా సీతాదేవి,గాదిరాజు బుచ్చిక్రిష్ణ రాజు,ఉద్దిస బుజ్జి,సవరపు ప్రసాద్,బొంతు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు..

# ఇద్దరికి కారుణ్య నియామకాలు

- ఉత్తర్వులు ఇచ్చిన కమిషనర్




కాకినాడ.పెన్ పవర్ జులై 15 :కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ జే. వెంకటరావు సోమవారం ఇద్దరికి కారుణ్య నియామక ఉత్తర్వులు అందజేశారు. జగన్నాధపురం ఎం ఎస్ ఎన్ మూర్తి మున్సిపల్ పాఠశాలలో పనిచేస్తూ మరణించిన సత్యనారాయణ స్థానంలో ఆయన భార్య దుర్గాదేవికి నగరపాలక సంస్థ సాధారణ విభాగంలో పనిచేసేలా ఉత్తర్వులు అందజేశారు.ప్రజారోగ్య విభాగంలో పారిశుద్ధ్య కార్మికునిగా పనిచేస్తూ మృతి చెందిన తాతబ్బాయి స్థానంలో ఆయన సతీమణి సంగంరెడ్డి భవాని ని పారిశుద్ధ్య కార్మికురాలిగా పనిచేసే అవకాశం కల్పిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం హెచ్ ఓ డాక్టర్ పృధ్వి చరణ్, మేనేజర్ కర్రి సత్యనారాయణ పాల్గొన్నారు.

## కేంద్రీయ విద్యాలయ సమస్యలపై ఎంపీ హరీష్ మాధుర్ ను కలిసిన శరత్ బొజ్జ



కాకినాడ.పెన్ పవర్ జులై 15 :గంటి హరీష్ మాధుర్ ని బహుజన్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మర్యాదపూర్వకంగా కలిసి బడుగు బలహీన వర్గాల పిల్లలకు కేంద్రీయ విద్యాలయాలో సీట్లను పెంచి బహుజన పిల్లలకు న్యాయం చేకూర్చాలని ఎంపీని కోరడం జరిగింది అయితే ఈ విషయానికి ఆయన స్పందిస్తూ ఖాళీలను ప్రిన్సిపల్ తో సంప్రదింపులు జరిపిన తర్వాత ఈ కేంద్రీయ విద్యా విధానాల యొక్క ఆవశ్యకతను తెలుసుకొని వచ్చే సంవత్సరం కోటాను పెంచే విధంగా తాను కృషి చేస్తానని, అంతేకాకుండా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఎన్.సి.ఈ.ఆర్టి ప్రవేశపెట్టిన హిందీ టెక్స్ట్ బుక్ ని ఆ హిందీ ప్రాంతంలో ఉన్నటువంటి ప్రజలు హిందీని పరిచయం చేయాలనేటటువంటి ఉద్దేశంతో త్రిభాషా సూత్రాన్ని ప్రవేశపెట్టడం జరిగింది అయితే దీనికి అనుగుణంగా పిల్లలకు సిలబస్ ని రూపొందించవలసినటువంటి అవసరం ఉంది అయితే ప్రస్తుతం ఉన్నటువంటి పాఠ్యపుస్తకాల్లో విద్యార్థులకు హిందీని దూరం చేయడమే కాకుండా తెలుగు ఇంగ్లీష్ కూడా అదే మాదిరిగా ఉన్నాయని ఈ విద్యా విధానంలో మార్పుతీసుకురావాలనేటటువంటి ఉద్దేశంతో బహుజన టీచర్ అసోసియేషన్ ఈ సంకల్పాన్ని ముందుకు తీసుకెళ్లింది. వర్ణమాల నేర్చుకునే స్థాయిలో నుండి సరళమైన స్థాయిలో భాషను బోధించాలి గాని కఠినమైన పదాలతో విద్యార్థుల యొక్క మానసిక స్థితి దూరంగా చదువుకు దూరంగా తీసుకెళ్లేటటువంటి పరిస్థితి చక్కని సరళమైనటువంటి భాషలో భాషా బోధన జరిగినట్లయితే టెన్త్ క్లాస్ తర్వాత ఐఐటి ట్రిబుల్ ఐటీ ఫౌండేషన్ కోర్సుల్లో భాషాపరమైనటువంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్త పడవచ్చని బహుజన టీచర్ అసోసియేషన్ అధ్యక్షులు శరత్ బొజ్జ వివరించడం జరిగింది.

# గృహ నిర్మాణాలకు ముందుకు రండి



- లబ్ధిదారులకు కమిషనర్ సూచన
- పలుచోట్ల అవగాహనా సదస్సులు
- హాజరైన హౌసింగ్ పిడి, అధికారులు




కాకినాడ.పెన్ పవర్ జులై 15 :కొమరగిరి లేఔట్ లో స్థలాలు పొందిన గృహ నిర్మాణ లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణానికి అవసరమైన తమ వాటా సొమ్మును త్వరగా సమకూర్చుకోవాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ జే.వెంకటరావు కోరారు. కాకినాడలోని 4,5,6 డివిజన్ల గృహనిర్మాణ లబ్ధిదారులు ఇళ్లు పూర్తి చేసుకునే అంశంపై సోమవారం అవగాహన సదస్సులు నిర్వహించారు. గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్.వి.వి సత్యనారాయణ,ఇతర అధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ లేబర్ ఏజెన్సీ ద్వారా గృహ నిర్మాణాలకు రూ. 3 లక్షల నుంచి రూ. 3.20 లక్షల వరకు ఖర్చు కాగలదని గతంలో అంచనా వేశారన్నారు. ఇందులో 1,80,000 కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలుసమకూరుస్తున్నాయనిమిగిలిన సొమ్మును లబ్ధిదారులు తమ వాటాగా సిద్ధం చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఆ మేరకు సొమ్ము సిద్ధం చేస్తే గృహ నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయవచ్చున న్నారు. 2025 మార్చి చివరి నాటికల్లా నిర్మాణాలు పూర్తి కాకపోతే కేంద్ర ప్రభుత్వ గృహ నిర్మాణ పథక నిధులు వెనక్కి వెళ్లే అవకాశం ఉంటుందని, అందువల్ల లబ్ధిదారులు త్వరగా తమ వాటా సొమ్మును సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఇళ్ల నిర్మాణానికి సంబంధించి ఇచ్చిన మూడు ఆప్షన్ల లో ఏదో ఒకటి ఎంపిక చేసుకోవచ్చని ఆయన సూచించారు.గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్.వి.వి. సత్యనారాయణ మాట్లాడుతూ లబ్ధిదారులకు ఇచ్చిన స్థలాల వద్ద మౌళిక సదుపాయాలను కూడా ప్రభుత్వమే కల్పిస్తోందన్నారు. లబ్ధిదారులు ఉత్సాహంగా ముందుకు వస్తే సొంతింటి కల సహకారమయ్యే అవకాశం ఉంటుందన్నారు. కాకినాడ సిటీ నియోజకవర్గం లో సుమారు 8900 ఇళ్లకు సంబంధించి గృహ నిర్మాణాలు మంజూరయ్యాయని, లబ్ధిదారులు ముందుకు వస్తే ఇవన్నీ త్వరలోనే పూర్తవుతాయన్నారు.సమావేశంలో గృహ నిర్మాణ శాఖ డిఈ కే. సత్యనారాయణ రెడ్డి, ఆయా డివిజన్లకు చెందిన స్పెషల్ ఆఫీసర్లు వర్మ, చక్రవర్తి స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు,గృహ నిర్మాణ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల సత్వర పరిష్కారం



- అధికారులకు కమిషనర్ ఆదేశం

కాకినాడ.పెన్ పవర్ జులై 15 : ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ జే. వెంకటరావు అధికారుల ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఉదయం 9:30 నుంచి 10:30 వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల నుంచి ఫోన్ ద్వారా వచ్చిన వినతులను కమిషనర్ స్వీకరించారు.పారిశుధ్యం,ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్,ఉద్యాన విభాగాలకు సంబంధించి 20 మంది సమస్యలను ఫోన్ ద్వారా తెలియజేశారు. అనంతరం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమాన్ని కమిషనర్ కొనసాగించారు.నగరపాలక సంస్థ కార్యాలయానికి 16 మంది నేరుగా వచ్చి పలు సమస్యలపై కమిషనర్ కు వినతులు అందజేశారు.వీధి దీపాలు వెలిగించాలని,కొన్నిచోట్ల స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని, పార్కుల్లో లైట్లు వేయాలని, అసంపూర్తిగా ఉన్న రహదారులను పూర్తి చేయాలని కమిషనర్ కు వినతిపత్రాలు అందజేశారు. ఆయా సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ వెంకటరావు అక్కడే ఉన్న అధికారులను ఆదేశించారు. వీధి దీపాల వంటి సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరించేలా ఆదేశాలు ఇచ్చారు.మిగిలిన సమస్యలను కూడా వారం రోజుల వ్యవధిలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికంగా ప్రజలు ఎదుర్కొనే ప్రతి ఒక్క సమస్యకు నాణ్యమైన పరిష్కారాన్ని అందిస్తామని స్పష్టం చేశారు. డయల్ యువర్ కమిషనర్ ద్వారా కానీ, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ద్వారా గాని ప్రతి సోమవారం సమస్యలను తెలియజేయవచ్చునని ప్రజలకు సూచించారు. ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యల పై ప్రతి శుక్రవారం అధికారులతో సమీక్షిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ సూపరింటెండెంట్ ఇంజనీర్ పి. సత్యకుమారి, డీసీపీ హరిదాస్,ఎంహెచ్ఓ డాక్టర్ పృద్వి చరణ్, ఏసీపీ నాగశాస్త్రులు,ఈఈ మాధవి, మేనేజర్ కర్రి సత్యనారాయణ, వివిధ విభాగాతిపతులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆక్రమణలు, డెబ్రిస్ పై ప్రత్యేక దృష్టి పెట్టండి

అధికారులకు కమిషనర్ ఆదేశం





కాకినాడ.పెన్ పవర్ జులై 15 :డ్రైనేజీలపై ఉన్న ఆక్రమణల తొలగింపు, రోడ్లపై ఇష్టానుసారంగా వేస్తున్న భవన నిర్మాణ సామాగ్రి పై ప్రత్యేక దృష్టి సారించాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ జే.వెంకటరావు అధికారులను ఆదేశించారు. స్థానిక స్మార్ట్ సిటీ సమావేశ మందిరంలో నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ విభాగానికి చెందిన కార్యదర్శులు, అధికారులతో ఈ అంశంపై సోమవారం సాయంత్రం సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని అనేక ప్రాంతాలలో డ్రైనేజీలను ఆక్రమించి వ్యాపారాల కొనసాగిస్తున్నారని, దీనివల్ల డి-సిల్టేషన్ పనులకు తీవ్ర అవరోధంగా ఉందన్నారు. ఆయా వ్యాపారులే స్వచ్ఛందంగా ఆక్రమణలు తొలగించుకునేలా చర్యలు తీసుకోవాలని లేదంటే నగరపాలక సంస్థ తరఫున తొలగించి, అందుకు అయ్యే చార్జీలను వసూలు చేయడంతో పాటు పెనాల్టీ వేయాలని ఆదేశించారు. అలాగే నగరంలో అనేక చోట్ల రోడ్ల ప్రక్కన, డ్రైనేజీలలోను భవన నిర్మాణ వ్యర్థాలను వేస్తున్నారని ఇకపై అలా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరికి వారే తమ తమ నివాసాలు, వాణిజ్య సముదాయాల వద్ద ఉన్న డిబ్రిస్ ను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని స్పష్టం చేశారు. తొలగించిన భవన నిర్మాణ వ్యర్థాలను ఏటి మొగ లోని ప్రాసెసింగ్ కేంద్రానికి తరలించాలన్నారు. అలా చేయలేని పక్షంలో నగరపాలక సంస్థను సంప్రదిస్తే ట్రాక్టర్ కు వెయ్యి రూపాయల చొప్పున చార్జీలను చలానా రూపంలో చెల్లించి డిబ్రిస్ ను తొలగించుకోవచ్చునన్నారు. ఈ విషయమై టౌన్ ప్లానింగ్, పారిశుద్ధ్య విభాగానికి చెందిన ప్లానింగ్,శానిటరీ సెక్రటరీలు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. తమ తమ సచివాలయాల పరిధిలో వీటిని గుర్తించి నోటీసులు ఇచ్చి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ రెండు అంశాలకు ప్రత్యేక ప్రాధాన్యతనివ్వాలని స్పష్టం చేశారు. సమావేశంలో డీసీపీ హరిదాస్ , ఏసీపి నాగశాస్త్రులు, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వి చరణ్, శానిటరీ ఇన్స్పెక్టర్లు కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రజల నుంచి వినతులు స్వీకరించిన ఇన్చార్జి జిల్లా రెవెన్యూ అధికారి శ్రీరమణి



కాకినాడ.పెన్ పవర్ జులై 15 :సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదు పరిష్కార వ్యవస్థ (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం -పిజిఆర్ఎస్) కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుంచి ఇన్చార్జి జిల్లా రెవెన్యూ అధికారి, డీఆర్డీఏ పీడీ కె శ్రీరమణి, సీపీవో పీ.త్రినాథ్, జిల్లా గృహనిర్మాణ సంస్థ పీడీ ఎన్వీవీ. సత్యనారాయణ, డీపీవో కె.భారతి సౌజన్య, కాకినాడ ఆర్డీవో ఇట్ల కిషోర్, డీఎల్డీవో పి.నారాయణ మూర్తి తదితరులు వినతులను స్వీకరించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో రెవిన్యూ, పింఛన్ల, ఆరోగ్యశ్రీ, ఇండ్ల స్థలాలు, ఆన్ లైన్ లో భూమి నమోదు వంటి అంశాలపై 470 అర్జీలు అందజేశారు.ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమంలో అందిన వినతలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేసి తీసుకున్న చర్యలను అప్డేట్ చేయాలని ఆమె సూచించారు. ఈ అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి, సకాలంలో పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ విభాగాధిపతులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి అండర్ 19 చెస్ పోటీలు .




అమలాపురం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, జూలై 15 : స్థానిక విద్యానిధి స్కూల్ నందు జిల్లాస్థాయి అండర్ -19 చెస్ పోటీలు: కోనసీమ జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర%శీ%లో అమలాపురం విద్యానిధి పాఠశాల నందు అండర్ -19 బాల బాలికల చెస్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా చెస్ అసోసియేషన్ సెక్రటరీ తాడి వెంకట సురేష్ తెలిపారు . ఈ పోటీల ద్వారా నంద్యాలలో జరిగే రాష్ట్ర జూనియర్ చెస్ ఛాంపియన్షిప్ నకు నలుగురు బాలురు, నలుగురు బాలికలను ఎంపిక చేస్తామని, అలాగే పోటీలో పాల్గొనేవారు 01/01/2005 తరువాత జన్మించి ఉండాలని ఆయన తెలిపారు

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com

# ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలి: లక్ష్మీనారాయణ

కంపెనీ 50 వసంతాల పూర్తితో పలు కార్యక్రమాలు





**పోడూరు, పెన్ పవర్, జులై-15:** హెచ్ .పి గ్యాస్ ప్రతి వినియోగదారుడు ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని పోడూరుకు చెందిన శ్రీసీతారామా ఎంటర్ ప్రైజెస్ ఏజెన్సీ అధినేత పసుమర్తి లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. వేడంగిలో సోమవారం కంపెనీ 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధానమంత్రి ఎల్పిజీ పంచాయతీ, స్టవ్ మార్పిడి మేళా, సర్వీసింగ్ క్యాంపు, ఈకేవైసీ నమోదు, వినియోగదారులకు అవగాహన వంటి కార్యక్రమాలను లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సర్పంచి చెల్లబోయిన పద్మపార్వతిశారద అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భాజపా జిల్లా కార్యదర్శి యర్రంశెట్టి పద్మారావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాయితీపై వినియోగదారులకు పథకాలను అందిస్తుందన్నారు. రాయితీ వర్తించేందుకు ఈకేవైసీ తప్పనిసరని వినియోగదారులు గుర్తించి త్వరితగతిన నమోదు చేయించుకోవాలన్నారు. ఏజెన్సీ అధినేత లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తమ ఏజెన్సీ పరిధిలో ప్రజలందరికీ మెరుగైన సేవలందిస్తున్నామన్నారు. 50 వసంతాలు పూరైన వేడుకలను వేడంగిలో పండుగ వాతావరణంలో ఘనంగా జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. సర్పంచి పద్మపార్వతిశారద మాట్లాడుతూ శ్రీసీతారామ ఎంటర్ ప్రైజెస్ ఏజెన్సీ ద్వారా అధినేత లక్ష్మీనారాయణ భవిష్యత్తులో ఇటువంటి మంచి కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. కార్యక్రమానికి హాజరైన వినియోగదారులకు లక్కీ డ్రా నిర్వహించి ముగ్గురు విజేతలకు బహుమతులు అందజేశారు. వీరగొమ్ముల బుజ్జి, పూతినీడి రంగారావు, గ్యాస్ ఏజెన్సీ సూపర్వైజర్ కడలి సూర్యనారాయణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఐ.ఐ.టి. లో ఎంపికైన విధ్యర్థులకు ఐ.టీ.డి.ఏ పి వో నగదు బహుమానం



**చింతూరు, పెన్ పవర్, జులై 15:**ఇటీవల విడుదలైన ఐ.ఐ.టి మెరిట్ జాబితలో ఎంపికయిన విద్యార్థులు వి వసుంధర తండ్రి మురుగన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పి ఆదిలక్ష్మి ప్రియ తండ్రి రాజులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతూరు బి హర్షిత తండ్రి సత్తిబాబు ఎ పి టి డబ్ల్యూ కూనవరం బాలికల పాఠశాల వీరికి ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కావూరి చైతన్య చింతూరు వారు 2000/- నగదు ప్రోత్సాహం అందించినారు. భవిష్యత్ లో బాగా చదివి పాఠశాలకు తల్లిదండ్రులకు ఆదివాసీ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపధ్యాయులు కె బాలకృష్ణ ఉపాధ్యాయులు సుబ్బయ్య , భద్రయ్య పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ కి ఘన సన్మానం.



**అమలాపురం టౌన్ పెన్ పవర్, జూలై 15:**జూలై ఇటీవల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ ఎస్. శ్రీధర్ బదిలి పై వెళుతున్న సందర్భంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కామన ప్రభాకరరావు కాంగ్రెస్ పార్టీ నాయకుల తో కలసి ఆయనను సోమవారం దుశ్శాలువా బుక్కెలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కామన మాట్లాడుతూ ఎస్ శ్రీధర్ జిల్లా ఎస్పీ గా పనిచేసిన కాలంలో శాంతి భద్రతలు కాపాడడం లో తీవ్రమైన కృషి చేసారని, జిల్లా అభివృద్ధి కి ఆయన కృషి మరువులేమని, అదేవిధంగా ఇటీవల జరిగిన భారత లోక్ సభ ఎన్నికలు, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో శాంతి భద్రతలు కాపాడడంలో ఏవిధమైన అల్లర్లు లేకుండా ప్రజలకు రక్షణ కల్పించిన గొప్ప అధికారి అని కొనియాడారు. ఎస్పీ శ్రీధర్ ఎక్కడ పని చేసిన నీతి నిజాయితీ గల అధికారి గా పనిచేయడం ఆయనే సాటి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు యార్లగడ్డ రవీంద్ర, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ వడ్డి నాగేశ్వరరావు,నాయకులు మీసాల బాబీ, వారనాశి దుర్గా రావు, బత్తిన సురేష్, నెల్లి వేంకట రమణ,పి నారాయణ మూర్తి తది తరులు పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

● జిల్లా ఎస్పీ సతీష్ కుమార్



**కాకినాడ.పెన్ పవర్ జులై 15:** కాకినాడ సిటీ పరిధిలోని మూడు పోలీస్ స్టేషన్లో నమోదైన కేసులను కాకినాడ పోలీసులు చేధించినట్లు కాకినాడ జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ తెలిపారు. అలాగే కాకినాడ వన్ టౌన్ పరిధిలో జరిగిన బంగారు వస్తువుల దొంగతనం కేసును చేధించి సుమారు నాలుగు లక్షల విలువగల133 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ చెప్పారు. ఈ విషయాలపై కాకినాడలోని జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ సోమవారం విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గత నెల 26వ తేదీన రాజాజీ వీధిలో బంగారు దుకాణం నడుపుతున్న సుధీర్ కుమార్ చౌహాన్ అనే వ్యక్తి బంగారు వస్తువులు వేరు వేరు ప్రదేశాల్లో తయారు చేయించి వాటిని కాకినాడలో అమ్ముతున్నారని గత నెల 26వ తేదీన రంగనాధన్న అనే వ్యక్తి బంగారు వస్తువులు తీసుకుని కోయంబత్తూరు నుండి వచ్చినట్లుచెప్పారు. ఆ వస్తువులు తయారీ ఫిర్యాది చౌహాన్కు నచ్చకపోవడంతో వాటిని తిరిగి అతనికి ఇచ్చి రంగనాథన్ను సామర్లకోటలో రైలు ఎక్కించటానికి 26వ తేదీన ప్రభుత్వ ఆసుపత్రి దగ్గరికి వచ్చారన్నారు. అక్కడ ఫిర్యాది వద్ద ఉన్న బ్యాగును కత్తిరించి ఆ బ్యాగులో ఉన్న నాలుగు లక్షల విలువచేసే 133 గ్రాములు బంగారంను దొంగతనం చేసినట్లుగా చౌహాన్ ఫిర్యాదు ఇచ్చారన్నారు. దీనిపై వన్ టౌన్ పోలీసులు దర్యాప్తు చేపట్టగా సోమవారం కాకినాడ దేవాలయం వీధిలో ఉన్న సహకార బ్యాంకు వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న విశాఖపట్నంనకు చెందిన అరటికట్ల తారకేశ్వరరావు, కరణం సత్తిబాబులను అరెస్టు చేసినట్లు చెప్పారు. వీరి వద్ద ఉన్న సుమారు నాలుగు లక్షల విలువ చేసే 133 గ్రాములు బంగారం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

అలాగే కాకినాడ పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈనెల 13వ తేదీన కాకినాడ చిట్టిబోయిన ఉమామహేశ్వరరావు అనే వ్యక్తి కుంభాభిషేకం వద్ద చేపలు కొనుగోలు చేసి తిరిగి వస్తుండగా ఒక వ్యక్తి మోటార్ సైకిల్ను అడ్డుగా ఆపి అతన్ని భయపెట్టి బెదిరించి 30 వేల రూపాయలు లాక్కుని పారిపోయాడన్నారు. దీనిపై పోర్ట్ పోలీసులు కేసు నమోదు చేయగా పోలీసుల సహకారంతో శనివారం తిరుపతికి చెందిన వాయిల వెంకటేశ్వర్లు అనే వ్యక్తిని అరెస్టు చేశామని, అతని నుండి నగదును రికవరీ చేసే సమయంలో వెంకటేశ్వర్లు బండిలో తెల్లకోటు, స్టెతస్కోప్ ఉండడంతో ముద్దాయిని విచారించామన్నారు. ఈ విచారణలో ముద్దాయి వెంకటేశ్వర్లు తాను చాలా చోట్ల ప్రభుత్వ ఉద్యోగునని, డాక్టర్గా పనిచేస్తానని చెప్పి అనేక మోసాలకు పాల్పడ్డారన్నారు. వెంకటేశ్వర్లుని ఆర్గనైజర్ క్రిమినల్గా గుర్తించి అతన్ని రిమాండ్కు పంపించినట్లు చెప్పారు. అలాగే కాకినాడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 17వ తేదీన చెందిన వెంకటేశ్వరరావు అనే వ్యక్తి పోలీస్ స్టేషన్కి వచ్చి కాకినాడ రేచర్ల పేటకు చెందిన తెలుగు రాజేష్, వలసపాకలకు చెందిన బక్కే కిషోర్ అనువార్లు తన దగ్గరకు వచ్చి ఒక్కొక్కరికి రోజుకి రెండు కార్లు, సెల్ఫ్ డ్రైవింగ్ రెండు వేలు అద్దె చెల్లించేలాగా మాట్లాడి తన వద్ద ఉన్న కార్లను తీసుకెళ్లారన్నారు. ఆ తర్వాత వారం రోజుల తర్వాత నుండి అద్దె సక్రమంగా చెల్లించకుండా అద్దె కోసం అడిగితే కాలయాపన చేయడంతో పోలీసులకు వెంకటేశ్వర ఫిర్యాదు చేశారన్నారు. దీనిపై పోలీసులు విచారణ చేయగా రెండు కార్లు వేరే వారి వద్ద తాకట్టు పెట్టి దీనికి ఒక్కొక్కటి లక్ష రూపాయలు చొప్పున తీసుకున్నట్లు తెలియ జేసారన్నారు. దీనిపై కేసు నమోదు చేసి విచారించగా గతంలో వీరు ఇదే తరహా మోసాలకు పాల్పడినట్లు గుర్తించడంతో తెలుగు రాజేష్, బక్కే కిషోర్లను అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఇదే తరహాలో వీరు ఏడు కారులను వారి వద్ద నుండి రికవరీ చేసి ఆ కార్ల యజమానులకు అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎవరైనా ఇన్కమ్ టాక్స్ లేక మరే అధికారి అని చెప్పి డబ్బులను డిమాండ్ చేసినట్లయితే వారి తాలూకా గుర్తింపును నిర్ధారణ చేసుకోవాలని సూచించారు. తాకట్టుదారులు ఆ వాహనానికి చెందిన సరైన ధ్రువపత్రాలా కావా అనేది నిర్ధారణ చేసుకోవాలని చెప్పారు. తాను ఎస్పీగా చేసిన సుమారు ఏడాది కాలం కాకినాడ జిల్లా ప్రజల ఆదరణ పొందాలని ఆనందంగా గుంటూరు జిల్లాకు ఎస్పీగా బదిలీపై వెళ్లడం సంతోషం కలిగించిందని సతీష్ కుమార్ తెలిపారు. కాకినాడ జిల్లా ఎస్పీగా సేవలందించి బదిలీపై వెళ్తున్న సతీష్ కుమార్ను దూసర్లపూడి రమణరాజు శాలువా వేసి దేవుని చిత్ర పటాన్ని అందించారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పి ఎంవిజె భాస్కరరావు, కాకినాడ డిఎస్పి కే హనుమంతరావు, పోర్టు సీఐ విఎల్వికే సుమంత్, వన్ టౌన్ సిఐ వి సురేష్ బాబు, త్రీ టౌన్ సిఐ కే భగవాన్, ఎస్సైలు పి చినబాబు, ఓ పుల్లయ్య, కానిస్టేబుళ్లు, హెచ్సీలు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంస్కృతితో జిల్లా కలెక్టర్ కు ఘన స్వాగతం





**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్ స్టాప్ రిపోర్టర్, జులై 15 :** గతంలో ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారిగా పనిచేసి అద్భుతమైన సేవలందించి తిరిగి అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ గా రావడం ఆదివాసుల అందరి హృదయాల్లో గూడు కట్టుకున్న నూతన కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ కు సోమవారం అన్ని గిరిజన తెగలు మేళ తాళాలతో , గిరిజన తెగల సంస్కృతి సాంప్రదాయ తొ ఘన స్వాగతం పలికారు. సోమవారం స్థానిక ప్రాజెక్ట్ అధికారి వసతి గృహం నుండి ఐటీడీఏ కార్యాలయం వరకు వేలాదిమంది అన్ని గిరిజన తెగలు ర్యాలీగా ఏర్పడి నూతన కలెక్టర్ జై నూతన కలెక్టర్ జై, నూతన కలెక్టర్ జై జై అంటూ నినాదాలతో ఐటీడీఏ కార్యాలయం వరకు వేలాదిమంది గిరిజనులు భారీ ర్యాలీలో జిల్లా జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట, రంపచోడవరం శాసనసభ్యురాలు మిరియాల శిరీష, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గానోరే, రంపచోడవరం సబ్ కలెక్టర్ యస్. ప్రశాంత్ కుమార్ లను గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపట్టే విధంగా ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా నూతన కలెక్టర్ ఎ యస్. దినేష్ కుమార్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలోని గిరిజనులకు ఇక్కడ పరిస్థితులను బట్టి గిరిజనులందరికి అందుబాటులో ఉంటూ సేవ చేసిన ఎడల ఏ అధికారికైనా మంచి గుర్తింపు ఉంటుందని ఆయన అన్నారు. జిల్లాలోని యువ ఐఏ యస్ లు ఈ జిల్లాలో పనిచేయుచున్నారని అందరము కలిసి ఒక టీం గా ఏర్పడి గిరిజన ప్రాంతాన్ని అభివృద్ధి పరిచే విధంగా మా వంతు కృషి చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయుచున్న పథకాలు అర్హులైన వారందరికీ పథకాలు అందే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. నాకు గిరిజన సంస్కృతి సాంప్రదాయాలతో మేళ తాళాలతో సత్కరించి అభిమానాన్ని చాటుకున్నందుకు పేరుపేరునా అందరికీ నా హృదయపూర్వక నమస్కారాలు తెలియజేస్తున్నానని ఇటువంటి కార్యక్రమం నా జన్మలో మర్చిపోనని నూతన కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయకులు వెదురు లచ్చిరెడ్డి, మఠం భాస్కర్ , జి డి. రామారావు దొర, జిల్లా వాల్మీకి సంఘం అధ్యక్షులు గొర్లె చిన్న నారాయణరావు, జిసిసి మాజీ డి యం.పులిమెట్ల మోహన్ రావు, జడ్పీటీసీలు గొర్లె బాలాజీ బాబు, బేబీ రాణి, నిరంజని దేవి, పండ చెల్లన్న దొర,కింటుపూరు లక్ష్మణరావు, వాస సత్యనారాయణ, దూళి డేవిడ్ రాజ్ ,తదితరులు పాల్గొన్నారు.





# విద్యకు ప్రభుత్వం పెద్దపీట



**పోడూరు, పెన్ పవర్, జూలై -15 :** విద్యకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మాజీ సర్పంచ్ పాలవలస తులసి రావు అన్నారు. జిన్నూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం స్టూడెంట్స్ అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను ప్రభుత్వం ప్రవేటుకు దీటుగా తీర్చి దిద్దుతుంది అన్నారు విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులతో పాటు విద్యా సామాగ్రి అందిస్తుందన్నారు. ప్రతి విద్యార్థి పట్టుదలతో చదివితే ఉత్తమ మార్కులు సాధించవచ్చు అన్నారు ప్రైవేటు పాఠశాలలో నిర్బంధ విద్యతో మానసిక వికాసం కోల్పోయే ప్రమాదం ఉందన్నారు . తెదేపా పార్టీ గ్రామ అధ్యక్షుడు భూపతి రాజు సత్యనారాయణ రాజు మాట్లాడుతూ మీ సొంతం అవుతుందన్నారు ఇప్పటినుంచి లక్ష్యంతో సాధించాలని పట్టుదలతో ప్రతి విద్యార్థి చదవాలని సూచించారు. బోధనలో సందేహాలను వెంటనే నివృత్తి చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఎప్పటికప్పుడు ఏ రోజు పాఠ్యాంశంపై ఆరోజు పరీక్షలు నిర్వహించాలన్నారు కార్యక్రమంలో సర్పంచ్ సుబ్రహ్మణ్యం వాయిస్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ హరిప్రసాద్ ను కలిసిన వర్కింగ్ జర్నలిస్టులు



**అమలాపురం టౌన్ పెన్ పవర్, జూలై 15:**జనసేన పార్టీ ఎమ్మెల్సీ హరి ప్రసాద్ ను సోమవారం ఆంధ్రప్రదేశ్ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ రాష్ట్ర అధ్యక్షులు ఐ వి సుబ్బారావు , ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్ మర్యాదపూర్వకంగా కలిశారు ఈసందర్భంగా వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని విన్నవించి వినతులు తో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఏ పి డ బ్లు జె మాజీ అధ్యక్షులు సోమసుందరం, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ మాజీ సభ్యులు మండేల బాబీ మరియు తదితరులున్నారు.